ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సీరియస్




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

ఇథనాల్ కంపెనీకి వ్యతిరేక ఆందోళన




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 159 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 09 రూ - 03/- శుక్రవారం 06 జూన్ 2025


## స్థానిక ఎన్నికలకు
# కేబినేట్ ఆమోదం




- ☛నెలాఖరులోగా లేదా జూలైలో స్థానిక ఎన్నికల నిర్వహణ
- ☛ఉద్యోగుల డిఏ తదితర డిమాండ్లపై సానుకూలత
- ☛ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమి
- ☛కేబినేట్‌లో పలు అంశాలపై సుదీర్ఘ చర్చలు



**హైదరాబాద్,జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికలు త్వరగానే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెలాఖరులోగా లేదా జూలైఓ ఎన్నికల నిర్వహణపై కసరత్తు చేసారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రిమండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. కేబినెట్‌లో ప్రధానంగా లోకల్ బాడీ ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈనెల చివరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వర్షాకాలం నేపథ్యంలో జూన్, జూలైలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ సాధ్యాసాధ్యాలపై చర్చించారు. అలాగే కాళేశ్వరంపై 300 పేజీల ఎన్డీఎస్ఏ రిపోర్ట్, 150 పేజీల విజిలెన్స్ రిపోర్ట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇచ్చారు. రిపోర్ట్‌పై మంత్రుల అభిప్రాయాలను సీఎం రేవంత్‌రెడ్డి తెలుసుకున్నారు. ఏపీలో పరిశ్రామికాభివృద్ధికి వివిధ జిల్లాల్లో ప్రభుత్వ భూములను బదిలీ చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్పెషల్ ఎక్సైజ్ సెస్ అమలు చేయాలని గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాశాఖలో మరో డైరెక్టర్ నియామకం వివరాలు 2లో

# తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు

☛స్టేటస్ రిపోర్ట్ వెంటనే ఇవ్వాలి ☛ఆర్సీబి జట్టుకు సన్మానంపై పలు ప్రశ్నలు ☛బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ




**బెంగళూరు,జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు చేయాలని బెంగళూరు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. స్టేటస్ రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించింది. మంగళవారం స్టేటస్ రిపోర్టును పరిశీలన చేస్తామని హైకోర్టు స్పష్టం చేసింది. తొక్కిస్లాట ఘటనపై బెంగళూరు హైకోర్టులో గురువారం విచారణ జరిగింది. ఘటనపై ప్రభుత్వానికి సంబంధించి వివరాలను అడ్వొకేట్ జనరల్ కోర్టుకు వివరించారు. రెండున్నర లక్షల మంది స్టేడియం వద్ద చేరుకున్నారని.. తొక్కిసలాట ఘటనలో 11 మంది మృతి చెందారని.. 56 మంది గాయాలు, 15 మంది డిశ్చార్జ్ అయ్యారని కోర్టుకు తెలిపారు. భద్రతాపరంగా అన్ని పటిష్టమైన చర్యలు చేపట్టామని ఏజే కోర్టుకు వివరించారు. ఇంతటి భారీ స్థాయి కార్యక్రమాలు జరుగుతుంటే ఎందుకు భద్రతాపరమైన చర్యలు తీసుకోలేదని చీఫ్ జస్టిస్ ప్రశ్నించారు. అన్ని భద్రతా చర్యలు తీసుకున్నామని కానీ ఊహించని విధంగా ఘటన జరిగిందని అడ్వొకేట్ జనరల్ తెలిపారు. తొక్కిసలాట జరిగిన సమయంలో అంబులెన్స్ లో ఉన్నాయా? అని సీజే ప్రశ్నించారు. స్టేడియం వెలుపలే అంబులెన్స్‌లు ఉన్నాయని.. అయితే లెక్కకు మించి గాయపడిన వారు ఉండటంతోనే కాస్త సమస్య వచ్చిందని ఏజే సమాధానమిచ్చారు. మెజిస్టేరియల్ విచారణకు ప్రభుత్వం ఆదేశించిందని... 15 రోజుల్లోనే ఘటనపై నివేదికను కోర్టుకు సమర్పిస్తామని తెలిపారు. స్టేడియంలోని 21 గేట్లు- తెరిచారా? అని కోర్టు ప్రశ్నించింది. మొత్తం గేట్లు- తెరిచామని అసలు ఎందుకు తొక్కిసలాట జరిగిందో విచారిస్తున్నామని వివరాలు 2లో



## పోలీసుల టార్చర్ కారణంగా
# యువకుడు మృతి

- తెలంగాణ ప్రభుత్వానికి ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసులు

**న్యూఢిల్లీ,జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):**పోలీసుల టార్చర్ కారణం గా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాల ధారంగా తెలంగాణ ప్రభుత్వానికి జాతీయ మానవ హక్కుల సంఘం నోటీసులు జారీ చేసింది. ఇటీవల రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో యువకుడి మరణంపై రెండు వారాల్లో సమాధానం చెప్పాలంటూ నోటీసులు వివరాలు 2లో

## 25 కోట్ల మందిని పేదరికం నుంచి
# బయటపడేశాం

● ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఎన్‌డిఎ కృషి ● ఎక్స్ వేదికగా ప్రధాని మోడీ వెల్లడి



**న్యూఢిల్లీ,జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** పేద ప్రజల సంక్షేమానికి ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని నరేంద్ర మోదీ గురువారం సామాజిక మాధ్యమం ఎక్స్‌లో వెల్లడించారు. ప్రజలను పేదరికం నుంచి బయట పడేయటానికి, వారు స్వయంసమృద్ధి సాధించేందుకు ఎన్‌డీఏ దశాబ్ద కాలంగా సాగిన పాలనలో పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకొన్నట్లు తెలియచేశారు. 25 కోట్ల మందికి పైగా పేదరికం నుంచి బయట పడ్డారని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ గౌరవంగా జీవించడానికి వీలుగా.. సమ్మిళిత, స్వయం సమృద్ధి భారత్‌ను తయారుచేసేందుకు ఎన్‌డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తాము ప్రవేశపెట్టిన అన్ని పథకాలు పేదల జీవితాలను మార్చాయన్నారు. పీఎం ఆవాస్ యోజన, పీఎం ఉజ్వల యోజన, జన్‌ధన్, ఆయుష్మాన్ భారత్ వంటివి ప్రజలకు ఇళ్లు, స్వచ్ఛమైన ఇంధనం, వివరాలు 2లో

# మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

- ●ఎన్‌కౌంటర్‌లో మరో అగ్రనేత సింహాచలం మృతి
- ●నెలలోపే నంబాల తరవాత మరో అగ్రనేత హతం
- ●సింహాచలంపై కోటి రివార్డు ఉన్నట్లు పోలీసుల ప్రకటన



**రాయ్‌పూర్,జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. అయితే ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారిలో కేంద్ర కమిటీ సభ్యుడు టెంటు లక్ష్మీ నరసింహాచలం అలియాస్ గౌతమ్ ఉన్నారు. ఆయన తలపై రూ. కోటి రివార్డు ఉంది. ఈ ఎన్‌కౌంటర్‌లో పలువురు కీలక మావోయిస్టులు మృతి చెందినట్లు తెలుస్తోంది. జిల్లాలో విస్తరించిన నేషనల్ పార్క్‌లో కాల్పులు కొనసాగుతున్నాయి. నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో భారీగా మావోయిస్టులు ఉన్నట్లు వివరాలు 2లో

# నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ

- ☛నేటి విచారణకు హాజరు కానున్న ఎంపి ఈటెల
- ☛9న హరీష్ రావు, 11న కెసిఆర్ విచారణకు హాజరు



**హైదరాబాద్,జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పై జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ విచారణను వేగవం తం చేసింది. ఈ క్రమంలోనే రాజకీయ నాయ కులకు కూడా నోటీసులు ఇచ్చింది. వీరిని విచా రించేందుకు గురువారం కాళేశ్వరం కమిషన్ హైదరాబాద్‌కు చేరుకుంది. విచారణలో భాగంగా శుక్రవారం బిజెపి ఎంపి ఈటల రాజేందర్‌ను ప్రశ్నించనుంది. తర్వాత ఈనెల 9న బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్‌రావు.. 11న మాజి సిఎం కెసిఆర్ ను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు రూప కల్పన నుంచి ప్రారంభోత్సవం వివరాలు 2లో




## ఫీజులు కట్టనందుకు
# ఇంత దాష్టీకమా..?

- ☛స్కూళ్లు పెట్టింది కేవలం ఫీజుల కోసమేనా..?
- ☛ఢిల్లీలోని ప్రైవేట్ స్కూలుకు హైకోర్టు చివాట్లు

**న్యూఢిల్లీ, 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఫీజులు రాబట్టుకునేందుకు విద్యార్థుల పట్ల దాష్టీకం ప్రదర్శించిన ఓ స్కూల్‌కు ఢిల్లీ హైకోర్టుగా గట్టిగా చివాట్లు పెట్టింది. స్కూళ్లు ఉన్నవి కేవలం ఫీజులు వసూలు చేయడానికే కాదని, విద్యాబుద్దులు కూడా నేర్పించాలని తెలిపింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం వ్యవహరించిన తీరుపై దిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఫీజు వసూలు విషయంలో యాజమాన్యం విద్యార్థుల పట్ల ప్రవర్తించిన తీరుపై అసహనం వ్యక్తం చేసింది. డబ్బు కోసం బహిరంగంగా విద్యార్థులను అవమానించడం సరికాదని పేర్కొంది. వివరాలు 2లో

## చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను
# పడేయడం దారుణం

- ☛వారికోసం అక్కడక్కడా ఊయలలుఏర్పాటు చేసే యోచన
- ☛మహిళా స్వచ్ఛంద సంస్థలతో త్వరలో సమావేశం
- ☛మేధోమథన సదస్సులో మంత్రి సీతక్క వెల్లడి



**హైదరాబాద్,5 (పిసిడబ్ల్యూ న్యూస్):** త్వరలో మహిళల హక్కుల మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలతో సమావేశం నిర్వహించి మహిళ భద్రత కోసం పటిష్ట విధానాలను రూపొందిస్తామని మంత్రి సీతక్క తెలిపారు. చాలా చోట్ల ముళ్ళ పొదల్లో, చెత్తకుప్పల్లో అప్పుడే పుట్టిన బిడ్డలను వదిలేసి వెళుతున్నారని.. చీమలు, కుక్కలు, చెత్త, ముండ్ల మధ్య శిశువుల ప్రాణాలు పోతున్నాయన్నారు. దీన్ని నివారించేందుకు వీలున్న చోట ఊయలలను ఏర్పాటు చేస్తామన్నారు. బిడ్డలను పారేయకుండా.. ఆ ఊయలలో వదిలేస్తే వారి బాధ్యతను తామే స్వీకరిస్తామని అన్నారు. మహిళా శిశు సంక్షేమం కోసం ఎన్నో కొత్త ఆలోచనలకు మేధో మధన సదస్సు ప్రాణం పోసిందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. రెండు రోజుల పాటు- జరిగిన మేధో మధన సదస్సు ముగింపు సభలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. మేధో మధన సదస్సు విజయవంతం అయ్యిందని.. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఇలాంటి సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. జిల్లాల్లో ఇలాంటి సదస్సులు నిర్వహించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ఈ సదస్సులో మహిళా శిశు సంక్షేమంపై పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలు, మేధావులు తమ విలువైన సలహాలు ఇచ్చారని అన్నారు. ÷లంగాణ ఏర్పాటై 10 సంవత్సరాలైనా ఇప్పటికీ బాల్య వివరాలు 2లో

## తొక్కిసలాట ఘటనపై సుమోటో కేసు నమోదు

(మొదటి పేజీ తరువాయి)

అడ్వొకేట్ జనరల్ పేర్కొన్నారు.... ఇప్పటికే నిర్వాహకులకు నోటీ-సులు జారీ చేశామని స్పష్టం చేశారు. ప్రతి విచారణను పూర్తిస్థాయిలో వీడియో రికార్డింగ్ చేసి కోర్టులో ప్రవేశపెడతామని చెప్పారు. ఈ సందర్భంగా కోర్టులోని న్యాయవాది అడ్వొకేట్ జనరల్‌కు నాలుగు సూటి ప్రశ్నలు వేశారు. జరిగిన ఘటనలోని వాస్తవాలను కప్పిపుచ్చాలని చూస్తున్నారని... నాలుగు ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కోరారు. క్రికెటర్లకు సన్మానం చేయాలని నిర్ణయించింది ఎవరు? ఆర్సీబీ నా లేక కర్ణాటక క్రికెట్ అసోసియేషన్ నా... లేక రాష్ట్ర ప్రభుత్వామా...? రాష్ట్రం కోసం ఆడిన ఆటగాళ్లను సన్మానించడానికి రాష్ట్రానికి ఉన్న అర్హత ఏంటి? ఎందుకు అలా చేయాలని అనుకున్నారు? విధాన సౌధ, చిన్న స్వామి స్టేడియంలో రెండు చోట్ల కార్యక్రమాన్ని నిర్వహించాల్సిన అవసరమేంటి? రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న భద్రతా పరమైన చర్యలు ఏంటి? ఈ ప్రశ్నలకు అడ్వకేట్ జనరల్ సమాధానాలు చెప్పాలని లాయర్ కోరారు. విచారణ అనంతరం వెల్లడిస్తామని సమాధానం చెప్పారు.

## 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం

(మొదటి పేజీ తరువాయి)

బ్యాంకింగ్, హెల్త్‌కేర్, గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించాయి. మోదీ సర్కార్ 3.0 ఏర్పడి జూన్ 9 నాటికి ఏడాది పూర్తి కానుంది. దీంతో ఆయన 11 ఏళ్లపాటు నిరంతరాయంగా ప్రధాని పదవిలో కొనసాగినట్లవుతుంది. ఈసందర్భంగా బుధ వారం ఏర్పాటు చేసిన మంత్రివర్గ సమావేశంలో మోదీ మాట్లా డుతూ.. ఉన్నతమైన లక్ష్యాలు నిర్దేశిరచుకొని.. వాటిని సాధించే దుకు ఉత్సాహంగా పనిచేయాలని సహచరులకు సూచించారు. ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.

## స్థానిక ఎన్నికలకు కేబినేట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టాలని మంత్రి మండలి నిర్ణయించింది. విద్యుత్ శాఖలో 300 పోస్టుల క్రియేషన్‌కు ఆమోదించింది. ఉద్యోగుల డిమాండ్లపై సుదీర్ఘంగా తెలంగాణ కేబినెట్ చర్చించింది. అధికారుల కమిటీ నివేదికపై మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగుల డీఏ, ఆరోగ్య భద్రత సహా..పెండింగ్ బిల్లుల అంశాల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. జహీరాబాద్ ఇండస్ట్రియల్ అథారిటీ- ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మహిళా సంఘాలకు బీమా నిధుల విడుదలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమిని కేటాయిస్తూ కేబినెట్ ఆమోదించింది. కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి యూనివర్సిటీ- కార్యకలాపాలు ప్రారంభించనున్నారు. దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కేరాఫ్‌గా కొత్తగూడెం నిలిచింది. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీతో తెలంగాణ ఖ్యాతి పెరుగనుంది. ఈ సందర్భగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి నుంచి కాళేశ్వరం కమిషన్ విచారణ

(మొదటి పేజీ తరువాయి)

వరకు జరిగిన అన్ని అంశాలపై ప్రశ్నల వర్షం కురుపించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యతలోపాలు, అవినీతి ఆరోపణలపై జస్టిస్ పిసి ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం కమిషన్ శుక్రవారం నుంచి రాజకీయ ప్రతినిధులను విచారించనున్నది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో లోపాలు, డిజైన్, నాణ్యత ప్రమాణాలు, ఆర్థిక అంశాలు వంటి వాటిపై కమిషన్ ఇప్పటికే నీటిపారుదల శాఖ ఇంజినీర్లను, రిటైర్డ్ ఇంజినీర్లను, నిర్మాణ సంస్థల ప్రతినిధుల నుంచి అఫిడవిట్లను స్వీకరించి వాటి ఆధారంగా జస్టిస్ పిసి ఘోష్ క్రాస్ ఎగ్జామినేషన్ చేసిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా కంట్రోలర్ అండ్ అడిటర్ జనరల్(కాగ్), నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-(ఎన్‌డిఎస్‌ఎ) నివేదికలను కూడా కమిషన్ పరిగణలోకి తీసుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఆర్థిక మంత్రిగా వ్యవహరించిన ఈటలను శుక్రవారం కమిషన్ ముందు హాజరు కానున్నారు. 9వ తేదీ సోమవారం రోజున నీటిపారుదల శాఖ మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు కమిషన్ ముందుకు రానున్నారు. ఈనెల 11వ తేదీ బుధవారం రోజున మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును కూడా కమిషన్ విచారించనున్నది. రాజకీయప్రతినిధుల విచారణలు తదుపరి కమిషన్ తుది నివేదికను ఈనెలాఖరులోగా ప్రభుత్వానికి అందజేస్తుంది.

## నేడు యాదాద్రికి సిఎం రేవంత్

**హైదరాబాద్,జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనులకి శంకుస్థాపన చేయనున్నారు. గంధమల రిజర్వాయర్‌కి , ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి, యాదగిరిగుట్ట వేద పాఠశాలకి శంకుస్థాపన చేస్తారు. యాదగిరిగుట్ట మెడికల్ కాలేజీకి ఫౌండేషన్ స్టోన్ వేయనున్నారు. తుర్కపల్లి పబ్లిక్ మీటింగ్‌లో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసగించనున్నారు.

## మావోయిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ

(మొదటి పేజీ తరువాయి)

భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. దీంతో భద్రతా బలగాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి.ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రతా బలగాలు ఎదురుకాల్పులకు దిగాయి. పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం ఆయన స్వగ్రామం. కాగా, ఈ ఘటనలో పలు ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి.మావోయిస్టు అగ్రనాయకుడు నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ జరిగిన నెలరోజుల్లోపే ఆ పార్టీకి మరో భారీ ఎదురు దెబ్బ తగిలింది. బీజాపుర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు తెంటు- లక్ష్మీ నరసింహాచలం మృతిచెందాడు. అతడు సుధాకర్‌గా పార్టీలో ప్రసిద్ధి చెందాడు. అతడికి గౌతమ్, ఆనంద్, చంటి బాలకృష్ణ రామరాజు, సోమన్న అనే మారు పేర్లు ఉన్నాయి. ఆయన స్వస్థలం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం. గత 40 ఏళ్లుగా మావోయిస్టు ఉద్యమంలో ఉన్న సుధాకర్‌పై రూ. కోటి రివార్డు ఉంది. 2004లో ప్రభుత్వంతో జరిగిన శాంతి చర్చల్లో ఆయన పాల్గొన్నారు. ఇంద్రావతి -టైగర్ రిజర్వ్‌లో మావోయిస్టు సీనియర్ నేతలు ఉన్నట్లు భద్రతా దళాలకు పక్కా సమాచారం అందడంతో.. డీఆర్‌జీ, ఎస్‌టీ-ఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని దిగ్బంధించి తనిఖీలు మొదలుపెట్టాయి. ఈ క్రమంలో తెల్లవారుజామున దళాలు- మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్ నేలకొరిగినట్టు సమాచారం. బీజాపుర్ ఎస్పీ డాక్టర్ జితేంద్ర యాదవ్ ఈ ఎన్‌కౌంటర్‌ను ధ్రువీకరించారు. అయితే సుధాకర్ మృతికి సంబంధించి ఎటువంటి ప్రకటను ఆయన జారీ చేయలేదు. బీజాపుర్ అడవుల్లో సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుంచి పెద్దమొత్తంలో ఆయుధాలను స్వాధీనం చేసుకొన్నారు. ఆరునెలల వ్యవధిలో మావోయిస్టు కేంద్ర కమిటీ-కి చెందిన ముగ్గురు నాయకులను దళాలు ఎన్‌కౌంటర్ చేయడం గమనార్హం. ఇక తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు, మావోయిస్ట్ పార్టీ మాజీ ప్రెస్ ఇన్‌ఛార్జి బండి ప్రకాశ్, స్పెషల్ జోన్ కమిటీ-సీనియర్ లీడర్ పాపారావు కూడా అక్కడే ఉన్నట్లు తమకు సమాచారం అందినట్లు- బస్తర్ ఐజీ పి.సుందర్ రాజు ప్రకటన జారీ చేశారు. ప్రకాశ్ మావోయిస్టుల నియామకాలు, ప్రచారం, దక్షిణ బస్తర్‌లో కార్యకలాపాలను పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఇతడిపై రూ.25 లక్షల రివార్డు ఉంది. ఇక పాపారావు గెరిల్లా యుద్ధతంత్ర నిపుణుడు. ఉచ్చులు పన్నడంలో దిట్టగా పేరుంది. చాలా ఐఈడీ ఇతర దాడుల్లో అతడు మోస్ట్‌వాంటెడ్‌గా ఉన్నాడు. అతడిపై రూ.20లక్షల రివార్డు ఉంది. వీరిద్దరికి సంబంధించిన సమాచారం వెల్లడి కాలేదు. కేవలం మూడు వారాల వ్యవధిలో అగ్రనేతలను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా చత్తీస్‌గఢ్‌లో జరిగిన పలు ఎన్‌కౌంటర్‌లలో ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందారు. అలాగే ప్రభుత్వం ఎదుట మరికొంతమంది మావోలు లొంగిపోయారు. మరోవైపు ఇంకొంతమంది మావోయిస్టులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మృతి

(మొదటి పేజీ తరువాయి)

ఇచ్చింది. పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాలను ఎన్‌హెచ్‌ఆర్సీ పరిగణలోకి తీసుకుంది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న జాతీయ మానవ హక్కుల సంఘం.. ప్రభుత్వానికి నోటీ-సులు జారీ చేసింది.అలాగే ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ డీజీపీకి కూడా ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీ-సులు పంపింది. దీనిపై రెండు వారాల్లోగా వివరణాత్మక నివేదిక ఇవ్వాలని కోరింది. మీడియా కథనాల్లో విషయాలు నిజమైతే, బాధితుడి మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించినట్లు-గా భావించాల్సి వస్తుందని కమిషన్ పేర్కొంది.

## మొక్కలు నాటడంలో నిర్లక్ష్యం వద్దు

- మాస్కులు ధరించే పరిస్థితి రావద్దన్న పొన్నం
- తార్నాక ఆర్టీసీ ఆస్పత్రికి పర్యావరణ అవార్డు

**హైదరాబాద్,జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):**మొక్కలను నాటడంలో నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు ఆక్సిజన్ మాస్కులు పెట్టుకునే పరిస్థితి వస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని గోల్కొండ ఏరియా ఆస్పత్రిలో మంత్రి మొక్కలు నాటారు. కాలుష్య నియంత్రణ చేయకపోవడంతో అనేక రకాల వ్యాధులు వస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా తీసుకోవాలని.. వాటిని సంరక్షించుకోవాలని కోరారు. ఇదిలావుంటే తెలంగాను రోడ్డు రవాణ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న తార్నాక ఆస్పత్రికి పర్యావరణ అవార్డు లభించింది. టీ-జీఎస్ ఆర్టీసీ తార్నక ఆస్పత్రికి ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు దక్కింది. పర్యావరణ పరిరక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చినందుకు ఈ అవార్డు లభించింది. ప్రభుత్వఆస్పత్రుల కేటగిరిలో బయోమెడికల్ వేస్ట్ మేనేజ్ మెంట్, ప్లాస్టిక్ వేస్ట్ తగ్గింపులో ఆస్పత్రి చేసిన కృషికి గాను ఈ అవార్డు వచ్చింది. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ లోని సనత్ నగర్ టీ-బీపీసీబీ కార్యాలయంలో ఈ అవార్డును ఆస్పత్రి బృందానికి మంత్రి ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈ అవార్డును టీ-జీఎస్‌ఆర్టీసీ ఆస్పత్రి బృందానికి ముఖ్యఅతిథిగా వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి కొండా అందజేశారు. తార్నాక ఆస్పత్రికి ఉత్తమ పర్యావరణ పరిరక్షణ అవార్డు లభించడం పట్ల ఆ సంస్థ ఎండీ సజ్జనార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డు ఆస్పత్రిలో ఆరోగ్య సంరక్షణను మెరుగుపర్చడం తోపాటు-, పర్యావరణ పరిరక్షణ కొనసాగించేందుకు ప్రేరణ అని అన్నారు ఆస్పత్రిలో బయో-మెడికల్ వేస్ట్ మేనేజ్‌మెంట్, ఎలాస్టిక్ వేస్ట్ తగ్గింపు, ఘన వ్యర్థాల నిర్వహణ పకడ్బందిగా చేస్తోన్న వైద్యులు, సిబ్బందిని ఈ సందర్భంగా సజ్జనార్ అభినందించారు.

## ఇథనాల్ కంపెనీకి వ్యతిరేక ఆందోళన

- 57మందిపై కేసులు నమోదు చేసిన పోలీసులు
- 12మంది అరెస్ట్..రిమాండ్‌కు తరలింపు



**జోగులాంబ జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):**గద్వాల జిల్లా రాజోలి మండలం, పెద్ద ధన్వాడ గ్రామ సమీపంలో 35 ఎకరాల్లో గాయత్రి ఇథనాల్ కంపెనీ నిర్మాణాన్ని వ్యతిరేకిస్తూ చేపట్టిన ఆందోళన కేసులో 57 మంది రైతులపై కేసులు నమోదు చేశారు. అందులో 12 మంది రైతులను గురువారం రిమాండ్‌కు తరలించగా 40 మంది రైతులు పరారీలో ఉన్నారని, 5 మందికి నోటీసులు ఇవ్వడం జరిగిందని పోలీసులు తెలిపారు. ఫ్యాక్టరీ నిర్మాణం దగ్గర 12 గ్రామాల రైతులు కంపెనీ నిర్మాణం చేపట్టే ప్రదేశంలో భారీ వాహనాలను, యంత్ర సామాగ్రిని, కూలీల పూరి గుడిసెలు, కంటైనర్లను తగులబెట్టి సుమారు రూ 40 లక్షల ఆస్తిని నష్టపరిచినట్లు- యజమాని మంజునాథ్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇప్పటికి 57 మందిపై కేసు నమోదు చేయగా 12 మందిని గురువారం అరెస్ట్ చేసి గద్వాల కోర్టులో హాజరు పరచి రిమాండ్‌కు తరలించారు.తెలంగాణ రాష్ట్రంలో నేటికి ఆంధ్ర పెత్తనం ఇంకా పోలేదనడానికి ఈ సంఘటనే నిదర్శనమని, పచ్చని పొలాలో చిత్తూరు జిల్లా మదనపల్లి టౌన్‌కు చెందిన కంపెనీ నిర్వాహకుడు మంజునాథ్ ఇథనాల్ కంపెనీ తెచ్చిన మంట 12 మంది గ్రామాల రైతులు పిల్ల, జల్ల, గూడు విడిసిన పక్షులా బతుకులు ఛిద్రమయ్యాయి. ఈ దుస్థితికి తెచ్చిన యజమానిపై గ్రామాల ప్రజలు మండిపడుతున్నారు. ఇథనాల్ కంపెనీ వద్దని పలుసార్లు జిల్లా కలెక్టర్‌కు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నా మాపై, మా 12 గ్రామాల రైతులపై చిత్తశుద్ధి లేకుండా కంపెనీకి వత్తాసు పలికే అధికారులు, నాయకులపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు- తెలుస్తోంది. ఈ సంఘటనలో 40 మంది రైతులపై కేసులు నమోదు కాగా గురువారం గద్వాల కోర్టులో హాజరు పరచి 12 మంది చిన్న ధన్వాడ, పెద్ద ధన్వాడ గ్రామాలకు చెందిన జయరాం రెడ్డి, రెహమాన్, నాగరాజు, కురువ చెన్నయ్య, డీలర్ నాగరాజు, నరసింహ, కురువ నారాయణ, కురువ శివన్న, కొంకల నరసింహ, కెఎంఎస్ శ్రావణ్, వీరన్న, రాజేంద్ర ప్రసాద్ అ నే రైతులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు.

## చెత్త, ముళ్ల పొదల్లో పసికందులను పడేయడం దారుణం

(మొదటి పేజీ తరువాయి)

వివాహ నిరోధక చట్ట రూల్స్‌ను అడాప్ట్ చేసుకోకపోవడం బాధాకరమన్నారు. త్వరలో రూల్స్‌ను అడాప్ట్ చేసుకుంటామని ప్రకటించారు.మహిళా శిశు సంక్షేమం కోసం నిపుణులతో ఒక అడ్వైజరీ కమిటీ నియమిస్తామని చెప్పారు. వారి సలహాలు సూచనలతో శాఖ ద్వారా అందుతున్న సేవలను మరింత పటిష్టపరుస్తామని వెల్లడించారు. బాలికల రక్షణ కోసం బాలికలతో స్నేహ కమిటీలను ఏర్పాటు చేస్తామనన్నారు. స్వీయ రక్షణ టీంలుగా స్నేహ కమిటీలు పనిచేస్తాయని చెప్పుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా అమ్మాయిలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అవగాహన కల్పిస్తామన్నారు. మహిళ, బాలికల భద్రత మీద పనిచేసే స్వచ్ఛంద సంస్థలను గుర్తించి అంగన్వాడీలను వారితో అనుసంధానం చేస్తామని అన్నారు. బాల్య వివాహాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామ సభల్లో, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల్లో బాల్య వివాహల వల్ల జరిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని మంత్రి తెలిపారు. ఐసీడీఎస్ పథకాలకు తెలంగాణ ప్రాంతంలోనే బీజం పడిందన్నారు.1972లో మహబూబ్‌నగర్‌లో ఫ్రీడమ్ ఫైటర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ ఐసీడీఎస్ ప్రారంభించారని అన్నారు. ఆ అనుభవాల ఆధారంగానే దేశవ్యాప్తంగా ఇందిరా గాంధీ ఐసీడీఎస్ స్కీంను విస్తరింపజేశారని తెలిపారు. అంగన్వాడీ సేవలకు ఆరాధ్యులుగా దుర్గాబాయి దేశ్‌ముఖ్, ఇందిరా గాంధీ నిలిచారని చెప్పుకొచ్చారు. వారి ఆదర్శంగా అంగన్వాడీ సేవలను ప్రతి ఇంటికి చేర్చాలన్నారు. ఈ ఏడాది వేయి అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలను నిర్మించి ఇస్తామని వెల్లడించారు. జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసి స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. అంగన్వాడీ గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని.. కాబట్టి దేశ భవిష్యత్తును లిఖించేది అంగన్వాడీ సిబ్బంది అని తెలిపారు. కరీంనగర్‌లో ప్రతీ శుక్రవారం అంగన్వాడీ సిబ్బంది గ్రామస్తులతో సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. అదే విధంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల అడ్మిషన్లను , హాజరును పెంచాలని మంత్రి ఆదేశించారు. ఆకాశాన్ని చీల్చుకొని అమ్మాయిలు అంతరిక్షానికి వెళ్లినా భూమి మీద కొన్నిసార్లు రక్షణ కరువవుతుందన్నారు. అందుకే అమ్మాయిల స్వీయ రక్షణ కోసం బాలికా రక్షక టీంలను ఏర్పాటు చేస్తామన్నారు. అమ్మాయిలను వేధిస్తే సంఘ బహిష్కరణకు గురవుతారని హెచ్చరించారు. అమ్మాయిలను ముట్టుకుంటే కఠిన శిక్షలు తప్పవన్నారు. అమ్మాయిల పట్ల చెడుగా ప్రవర్తిస్తే ఇలాంటి శిక్షలు అనుభవించాల్సి వస్తుందో అబ్బాయిలకు అవగాహన కల్పించాలని మంత్రి సీతక్క వెల్లడించారు.

## ఫీజులు కట్టనందుకు ఇంత దాష్టీకమా..?

(మొదటి పేజీ తరువాయి)

ద్వారకాలోని ఓ ప్రైవేటు పాఠశాల యాజమాన్యం 30మందికి పైగా విద్యార్థుల పట్ల దారుణంగా ప్రవర్తించింది. వారి తల్లిదండ్రులు సమయానికి ఫీజు చెల్లించడంలో విఫలమయ్యారనే కారణంతో బహిరంగంగా వారిని అవమానించింది. విద్యార్థులను స్కూల్ జాబితాలో నుంచి తొలగించింది. వారిని స్కూల్‌కి రాకుండా చేసింది. అందుకోసం సిబ్బందిని కూడా నియమించింది. దీనిపై కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు.. పాఠశాల యజమాన్య చర్యపై అసహనం వ్యక్తం చేసింది. కేవలం డబ్బు కోసం విద్యార్థుల పట్ల ఈ విధంగా ప్రవర్తించడం సరికాదు. ఫీజు కోసం వారిని బలవంతం చేయడం, బెదిరించడం ఆమోదయోగ్యం కాదు. విద్యార్థిని మానసికంగా వేధించడమే అవుతుంది. పాఠశాలలు వాణిజ్య సంస్థల్లా ప్రవర్తించ కూడదు. విద్యార్థులను లోనికి రానివ్వకుండా చేయడం విద్యా సంస్థల ప్రాథమిక ధర్మానికి విరుద్ధం అని వ్యాఖ్యానించింది. డబ్బు అర్జించడమే లక్ష్యంగా పాఠశాలలు నెలకొల్పలేదు. విద్యార్థులకు చదువు తో పాటు విలువలు కూడా నేర్పించడం దాని ప్రధాన విధి. పాఠశాలలకు ఫీజుల చెల్లింపునకు సంబం ధించి కోర్టు జారీ చేసిన ఆదేశాలు తల్లిదండ్రులు తప్పక పాటించాల్సి ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది.

## ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు సీరియస్

- హుటాహుటిన ఎఐజి ఆస్పత్రికి తరలింపు
- ఆస్పత్రికి వెళ్లి పరిస్థితిని తెలుసుకున్న హరీష్ రావు



**హైదరాబాద్,జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ భారాస ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన్ను వెంటనే గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. గుండె సంబంధిత సమస్యతో అస్వస్థతకు గురైనట్టు గుర్తించిన వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి ఆందోళనకంగా ఉన్నట్టు సమాచారం. మాజీ మంత్రి హరీశ్‌రావు, పలువురు భారాస నేతలు ఏఐజీ ఆసుపత్రికి చేరుకుని గోపీనాథ్ ఆరోగ్యపరిస్థితి తెలుసు కున్నారు. ప్రస్తుతం ఆయనకు ఐసీయూలో చికిత్స కొనసాగుతోందని హరీశ్‌రావు తెలిపారు. ప్రస్తుతం మాగంటి ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు- సమాచారం. ఏఐజీ ఆస్పత్రి వర్గాలు హెల్త్ బులిటెన్ విడుదల చేయనున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అస్వస్థతతో ఆస్పత్రి పాలయ్యారని తెలియటంతో మాజీ మంత్రి హరీష్ రావుతోపాటు- పలువురు బీఆర్ఎస్ నేతలు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. మాగంటి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితిపై హరీష్ రావు స్పందించారు. ఆయన మాట్లా డుతూ.. 'ఎమ్మెల్యే మాగంటి ఐసీయూలో ఉన్నారు. ఆయనకు చికిత్స కొనసాగుతోందని తెలిపారు.

# సీతా నాగారం గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**హనుమకొండ, జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** హసన్పర్తి మండలంలోని సీతా నాగారం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడానికి విచ్చేసిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజుని గ్రామ ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు మరియు మహిళలు, యువకులు బుక్స్ అందజేసి ఘన స్వాగతం పలికారు..అనంతరం గ్రామంలోని ప్రధాన కూడలి నుండి కార్యక్రమ స్థలానికి సాగిన ర్యాలీలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా CRR నిధుల ద్వారా మంజూరైన రూ. 1 కోటి రూపాయల బీటీ రోడ్డు పనులకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామ మహిళ అధ్యక్షురాలుగా ఎన్నికైన మానసనీ శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీలో బాగా కష్టపడాలి పలు సూచనలు సలహాలు చేశారు. తదనంతరం గ్రామ పంచాయతీలో పంపుసెట్ ఆపరేటర్ గా పనిచేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన దావా రాజేందర్ కుటుంబ సభ్యులకు రూ. 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి వారి కుమారునికి చదువులకు అన్ని విధాలు అండగా ఉంటానని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. ప్రతి గ్రామానికి మౌలిక వసతులు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. రోడ్లు, డ్రైన్లు వంటి మౌలిక వసతులు కల్పన దిశగా అడుగులు వేస్తున్నాం, కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పం, గ్రామాలను పల్లెలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది, ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం. ప్రతి పథకాన్ని పారదర్శకంగా అమలు చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. గ్రామీణ అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యత, ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే మా ప్రభుత్వ లక్ష్యం. నాణ్యతతో పనులు ఈ పనులు పారదర్శకంగా, నాణ్యతతో చేయాలన్నదే నా స్పష్టమైన ఆదేశం. ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల ఈ సీసీ రోడ్లు మరియు డ్రైన్లు పూర్తయిన తర్వాత ప్రజలకు మంచి వాతావరణం, రవాణా సౌలభ్యం, శుభ్రత అందుతుంది.ప్రతి పథకం ప్రతి ఇంటికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలను ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికీ తీసుకెళ్లే బాధ్యతను నేను గౌరవంగా తీసుకుంటున్నాను. ప్రజల సహకారం కీలకం అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరం. మీ ఆశీర్వాదం, మీ సహకారం నాకు బలంగా నిలుస్తుంది అన్నారు.అలాగే మీకు ఏ సమస్య ఉన్న నా డయల్ యువర్ ఎమ్మెల్యే 8096107107 కి ఫోన్ చేసి మీ సమస్య తెలియజేసే త్వరితగతన మీ సమస్య పరిష్కరించే విధంగా కృషి చేస్తాను అన్నారు. స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు కుకట్ల రాజు, మాజీ దావా రవి, ఆత్మకుర్ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు జోరిక పూలక్కా తో మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.





# గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు

- మాటల ప్రభుత్వం కాదు - చేతల ప్రజా ప్రభుత్వం ఇది
- అర్హులలందరికి సంక్షేమ పథకాలు అందిస్తున్న గొప్ప కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం
- నాడు కాంగ్రెస్ హయాంలో ఇచ్చిన రేషన్ కార్డు లు నేడు మళ్ళీ కాంగ్రెస్ హయాంలోనే

**హనుమకొండ, జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):**కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు పాలనపరమైన ఇబ్బందులు కలగకుండా గురువారం హసన్పర్తి మండల పరిధిలోని సిద్ధాపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ శాఖ పరిధిలోని MGNREGS 20 లక్షల రూపాయల నిధులతో గ్రామ పంచాయతీ భవనానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. తొలుత ఎమ్మెల్యే నాగరాజుని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. గ్రామ మహిళామణులు కోలాటాలతో ఎమ్మెల్యే నాగరాజుని ఘన స్వాగతం పలికారు. అనంతరం పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కను నాటి పర్యావరణాన్ని రక్షించాలని గ్రామస్తులతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేడ్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచామని గత 10 సం.లో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదనీ మళ్ళీ ఇందిరమ్మ ప్రభుత్వంలో వచ్చాకే అర్హులైన వారికి రేషన్ కార్డులను అందించమన్నారు మన వర్ధన్నపేట నియోజవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం కేటాయించగా సుమారు ఇప్పటికే 1500కు పైగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కేటాయించడం జరిగిందన్నారు. అలాగే శ్రీ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మరియు రైతులకు ఆత్మీయ భరోసా మహిళలకు పెద్ద పీట వేస్తూ కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని సంకల్పంతో ముందుకు వెళ్తున్న తరుణంలో ప్రతిపక్షాలు చేసే కుట్రలను తరిమికొడుతూ మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల ప్రభుత్వం దయచేసి ప్రజలందరూ బిఆర్ఎస్ బిజెపి నాయకుల మాయమాటలకు మోసపోకుండా అన్నం పెట్టే కాంగ్రెస్ పార్టీని హక్కున చేర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, మండల అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు జోరిక పూల, గ్రామ పార్టీ అధ్యక్షుడు చిరంజీవి, యూత్ నాయకులు మంద రాజు, జట్టి యుగేందర్, నితిన్ రెడ్డి, తో పాటు మండల గ్రామస్థాయి నాయకులు కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.







# కరాటే విజేతలను అభినందించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య







**హనుమకొండ, జూన్ 5(పిసిడబ్ల్యూ న్యూస్):** ఉత్తరాఖండ్ రాష్ట్రం, హరిద్వార్ లో ఇటీవల జరిగిన అంతర్జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన హనుమకొండ జిల్లా BMR కరాటే అకాడమీకి చెందిన విద్యార్థులను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అభినందిం చారు. కుమతి, కటాస్ విభాగంలో విజేతలుగా నిలిచిన 6 మంది విద్యార్థులను ఎంపీ సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ... ఆత్మరక్షణ కొరకు కరాటే తప్పనిసరని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు మంచి నైపుణ్యం ప్రదర్శించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు సంపాదించాలన్నారు. బాలికలు చదువుతో పాటు, వారు ఆపద సమయంలో తమను తాము రక్షించుకునేందుకు కరాటే లాంటి సెల్ఫ్ డిఫెన్స్ ఎంతో అవసరమని ఎంపీ అన్నారు.ప్రతిభావంతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. శిక్షణ కల్పిస్తున్న కరాటే మాస్టర్ లను ఎంపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ కరాటే రిఫరి సంతోష్, మరియు కరాటే కోచ్ లు గణేష్, దినేష్ తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే రేవూరిని కలిసిన పరకాల ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ

**పరకాల, జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మండల ఎరువులు పురుగుమందులు, విత్తనముల డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పరకాల అరుణ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ సీడ్స్ ప్రొప్రైటర్ గందె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డిని హనుమకొండ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నూతన కమిటీ అధ్యక్షుడు గందె వెంకటేశ్వర్లుని, ప్రధాన కార్యదర్శి నవత బ్రదర్స్ శివాజీని, కోశాధికారి మల్లికార్జున ట్రేడర్స్ ఎర్ర లక్ష్మణ్ ని శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలపడం జరిగింది. ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ... విత్తనాలు ఎరువులు, పురుగు మందుల వ్యాపారులు నాణ్యమైన విత్తనాలు ఎరువులను రైతులకు అందించే విధంగా నాణ్యత ప్రమాణాలతో తమ వ్యాపారాలు నిర్వహించుకోవాలని స్థానిక ఎమ్మెల్యేగా నా సహాయ సహకారాలు మీకు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యాపారస్తులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సంగారెడ్డి జిల్లా లోని అన్ని పాఠశాల్లో గ్రామసభ నిర్వహించాలి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పరిధిలోని గ్రామ పంచాయతీల్లో గ్రామ కార్య దర్శి ,సర్పంచ్ ల ఆధ్వర్యంలో బడి బాటలో భాగంగా గ్రామసభలు నిర్వహించాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. డీఈవో మాట్లాడుతూ గ్రామసభలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులను, స్వయం సహాయక బృందాల సభ్యులను, అంగన్వాడీ టీచర్లను, గ్రామ ప్రముఖులను, విద్యార్థుల తల్లిదం డ్రులను భాగస్వాములను చేయాలని సూచించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విధంగా తీర్మానం చేయాలని సూచించారు.

## సంగారెడ్డిలో తొలి మహిళా పెట్రోల్ బంక్

**- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే ప్రయత్నంలో భాగమే.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వ చెప్పిన మాట నిలబెట్టుకునే విధంగా,సంగారెడ్డి పట్టణంలోని పోతిరెడ్డిపల్లిబైపాస్ రోడ్డులో సంగారెడ్డి డీఆర్డీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహిళా పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవానికి ముస్తాబైంది. మహిళా సంఘాలలో ఉన్న మహిళల చేత, వారి ఆధ్వర్యంలోనే ఈ పెట్రోల్ బంకును నిర్వహిస్తారు.బంకు నిర్వహణ కోసం కావాల్సిన సిబ్బంది 14 మందికి ప్రత్యేక శిక్షణ నేర్పించినట్లు డీఆర్డీవో జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఇద్దరు మేనేజర్లు, 12 మంది సిబ్బంది ఉంటారని పేర్కొన్నారు.

## పెళ్లిరోజు సందర్భంగా అనాథ ఆశ్రమానికి నిత్యవసర వస్తువులు అందజేత



**నర్సంపేట, జూన్ 05,(పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన మహమ్మద్ అజారుద్దీన్ ఆసియా వివాహ మహోత్సవ సందర్భంగా వరంగల్ శివనగర్ లో ఉన్న అనాధ ఆశ్రమం లో పెళ్లిరోజు వేడుకలు నిర్వహించారు. అనాధ పిల్లల సమక్షంలో వివాహ మహోత్సవ వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేశారు. పిల్లలకి కేకు చాక్లెట్ బిస్కెట్లు పంపిణీ చేశారు. అనంతరం నిత్యవసర వస్తువులు అందజేశారు. వారు మాట్లాడుతూ మా వివాహ మహోత్సవం సందర్భంగా పిల్లలకి సహాయంగా ఉంటుందని నిత్యవసర వస్తువులు అందజేశాము అని తెలిపారు ఈ పిల్లల మధ్యన వివాహ మహోత్సవ వేడుకలు జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని ఉన్నారు రాబోయే రోజుల్లో కూడా మా వంతుగా ఆశ్రమానికి సహాయం గా ఉంటామని తెలిపారు

## బాల పురస్కార్ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

**మహబూబాబాద్ జూన్ 05,(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డులు 2025 ఎంపికకు దరఖాస్తులు చేసుకునేందుకు జూలై 31వ తేది వరుకు గడువు ఉందని జిల్లా సంక్షేమ అధికారి ధనమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల బాలికలకు ప్రధాన మంత్రి రాష్ట్రీయ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. 5 నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలు అర్హులని తెలిపారు.నూతన సృజనాత్మక ఆవిష్కరణలు, పర్యావరణం, సామాజిక సేవ, క్రీడలు, కళలు, సాంస్కృతిక కళలు తదితర వాటిలో ప్రావీణ్యం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వారు https:///awards.gov.in వెబ్ సైట్ నందు గడువులోపు దరఖాస్తు చేసుకోవాలని కోరారు..





## కురవిలో గ్రామ రెవెన్యూ సదస్సులను పరిశీలించిన కలెక్టర్

**మహబూబాబాద్ జిల్లా, జూన్ 05(పి.సి.డబ్ల్యూ న్యూస్):** గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, చిన్న గూడూరు మండలం జయ్యారం, కురవి మండలం నేరేడ, సుదనపల్లి గ్రామాలలో జరుగుతున్న గ్రామ రెవెన్యూ సదస్సుల ఆయన పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టి ప్రవేశ పెట్టిన భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టం 2025, అని, ఈ చట్టం ద్వారా సామాన్య ప్రజలు రైతులకు భూ సమస్యల పరిష్కారానికి సరికొత్త విధానం అమలు చేస్తున్నట్లు తెలిపారు.కావున భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్క రైతు ఈ సదస్సులో తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఇవ్వాల్సిందిగా కోరారు, క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చేయుటకు చర్యలు తీసుకుంటుందని అన్నారు.రెవెన్యూ సదస్సులకు హాజరయ్యి లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని దరఖాస్తు ఫారాలను ముందుగా అందించాలని ఆయన సూచించారు.

## మొక్కలు నాటిన కమిషనర్ అరుణ శ్రీ

**- ప్రతి ఒక్కరు మొక్కలు నాటడం కాపాడాల్సిన బాధ్యత అందరూ తీసుకోవాలి..!**



**గోదావరిఖని: జూన్ 05(పి.సి.డబ్ల్యూ న్యూస్):** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్, కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) జె. అరుణ శ్రీ అన్నారు. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో రామగుండం పట్టణ ప్రకృతి వనం, నగర వాటిక ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ.. త్వరలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పెద్ద సంఖ్యలో మొక్కలు నాటడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. స్థానికంగా ఉన్న స్వశక్తి మహిళలలో ఆసక్తి ఉన్న వారిని అమృత్ మిత్రలుగా నియమించి వారిచే మొక్కలు నాటించి సంరక్షణా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 30మంది స్వశక్తి మహిళలు అమృత్ మిత్రలుగా సేవలందిస్తున్నారని అన్నారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షాభాజ్ , అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తేజస్విని , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్ , మెప్మా సిబ్బంది స్వశక్తి మహిళలు పాల్గోన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



**కాజిపేట్ జూన్ 05(పి.సి.డబ్ల్యూ న్యూస్):** కాజిపేట్ రైల్వే స్టేషన్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. కాజీపేట్ ఎస్సై నవీన్ కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం రైల్వే క్వార్టర్స్ సమీపంలోని రామాలయం గుడి వద్ద బుధవారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు మృతిని వయస్సు దాదాపు 45- 50 సంవత్సరాలు ఉంటాయని ఎత్తు 5.6 కోలముఖం, చామన చాయ రంగు, బార్డర్ గీతల షర్టు, నలుపు రంగు పాయింటు ధరించి ఉన్నాడని మెడలో తెలుపు రంగు చైన్ ధరించి ఉన్నాడని ఎడమ చేతికి గాయమై తెలుపు పట్టి ఉందని ఆనవాళ్లు బట్టి చూస్తే అనారోగ్యంతో మృతి చెందినట్లు భావిస్తున్నామని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని ఎంజీఎం ఆస్పత్రి లో భద్రపరిచామని ఆచూకీ తెలిపిన వారు కాజిపేట్ పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని పోలీసులు చెప్పారు.

## తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ఇరవై ఎనిమిది (TGSWRDC) మహిళా డిగ్రీ కళాశాలలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను బీఏ, బీకాం, బీఎస్సీ మొదటి సంవత్సరం డిగ్రీ. కోర్సులలో (ఇంగ్లీష్ మీడియం) ప్రవేశాల కోసం నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేసిందని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబాల కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.ప్రవేశాల కోసం అర్హతలు :-డిగ్రీ లో అడ్మిషన్ కోసం మహిళా అభ్యర్థులు తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు లేదా ఇతర గుర్తింపు పొందిన బోర్డుల ద్వారా నిర్వహించిన ఇంటర్మీడియట్ (10o2) పరీక్ష -2025 లో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. గ్రామీణ ప్రాంతాల అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1,50,000కు మించకూడదు. పట్టణ ప్రాంతాల అభ్యర్థుల తల్లిదండ్రుల అభ్యర్థుల ఆదాయం రూ.2,00,000కు మించరాదు.ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి :- దరఖాస్తు పత్రాలను రాష్ట్రంలోని ఇరవై ఎనిమిది మహిళా డిగ్రీ కళాశాలలలో నేరుగా సమర్పించాలి. దరఖాస్తుల స్వీకరణ మే నెలలోనే ప్రారంభించడం జరిగింది. దరఖాస్తులు స్వీకరించేందుకు చివరి తేదీ 23.06.2025.దరఖాస్తుతోపాటు జత చేయాల్సిన పత్రాలు:పదవ తరగతి మార్కుల మెమో (అటెస్టెడ్ కాపీ)ఇంటర్ మార్కుల మెమో (అటెస్టెడ్ కాపీ)01.01.2025 తర్వాత పొందిన తాజా ఆదాయ ధ్రువీకరణ పత్రంకుల ధ్రువీకరణ పత్రం5 పాస్పోర్ట్ సైజు ఫోటోలుఈ డిగ్రీ కళాశాలలు అన్నీ మహిళా కళాశాలలు కాబట్టి అర్హత కలిగిన మహిళా అభ్యర్థులే దరఖాస్తు చేయాల్సిందిగా అభ్యర్థులు గమనించాలి. అసంపూర్ణంగా ఉన్న దరఖాస్తులు లేదా చివరి తేదీ తర్వాత వచ్చిన దరఖాస్తులు ఎట్టిపరిస్థితుల్లో పరిగణనలోకి తీసుకోబడవు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడ్డ మహిళలకు నాణ్యమైన ఉన్నత విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషిచేస్తూ పెద్దపీటవేస్తోంది. మరిన్ని వివరాల కోసం అడ్మిషన్ కోరుకునే అభ్యర్థులు అధికారిక వెబ్సైట్ www.tgswreis.ac.inను సందర్శించాలని లేదా సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 040-23391598 కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధికార ప్రతినిధి అంబాల కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఏఎస్ఆర్ స్వచ్ఛందసంస్థ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**• ఎర్రబోయిన రాజశేఖర్**





**నర్సంపేట జూన్ 05,( పీసీడబ్ల్యూ న్యూస్):** నర్సంపేట పోలీస్ స్టేషన్ ఆవరణలోటౌన్ సి.ఐ. రఘుపతిరెడ్డి చేతుల మీదుగా మామిడి మొక్కను నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ. మానవ మనుగడ అంతరించి పోకుండా ఉండటానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించి,భవిష్యత్ తరాలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు పర్యావరణ వేత్త, ఉత్తమ సేవా అవార్డ్ గ్రహీత రాజశేఖర్ మాట్లాడుతూ ఓజోన్ పొర దెబ్బ తినకుండా,అధిక ఉష్ణోగ్రతలు అరికట్టడానికి ఇంధన కాలుష్యాన్ని నియంత్రించి పర్యావరణాన్ని కాపాడాలన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్.ఐ.రవికుమార్,ప్రతిభ స్వచ్ఛంద సంస్థ, అధ్యక్షుడు,గిరిగాని సుదర్శన్,స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు బెజ్జంకి ప్రభాకర్, కాసుల వెంకటాచారి,గుంటి సంజీవ,పోలీసులు,వీరన్న,శ్రీలత,మహేష్,బిక్షపతి,రవి లు పాల్గొన్నారు.

## శివపార్వతుల, అలివేలు మంగ సమేత శ్రీ వీర వెంకటేశ్వర స్వామి

**• పద్మావతి అమ్మవారి 27వ వార్షిక కళ్యాణ మహోత్సవం • సిరోలు ఆలయాల అభివృద్ధి కమిటీ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ రవీందర్ రెడ్డి, సీరోలు తహసిల్దార్ పూర్ణచందర్, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సమత**

**మహబూబాబాద్ జిల్లా,సీరోలు జూన్ 05(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడకు దత్తతగా ఉన్న శివాలయం వెంకటేశ్వర ఆలయంలో శివపార్వతుల, అలివేలు మంగ సమేత వీర వెంకటేశ్వర స్వామి పద్మావతి అమ్మవారి 27వ వార్షిక కళ్యాణ మహోత్సవం దత్తత ఆలయాల ఇంచార్జ్ నరేందర్ పర్యవేక్షణలో వేములవాడ దేవస్థానం వేద పండితుల మంత్రోచ్ఛారణలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో సిరోలు గ్రామం తో పాటు చుట్టూ ఉన్న గ్రామాల భక్తులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిరోలు ఆలయాల అభివృద్ధి కమిటీ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, కురవి వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ రవీందర్ రెడ్డి, సీరోలు తహసిల్దార్ పూర్ణచందర్, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సమత ఆలయ అర్చకుడు సంతోష్, వేములవాడ ఆలయ వేద పండితులు శ్రీనివాస శర్మ శివప్రసాద్ శర్మ మురళీ శర్మ జగన్మోహన్ శర్మ గ్రామ మాజీ సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## పలు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన ఎమ్పిడిఓ లక్ష్మీ.

**• ముఖ్య అతిథిగ పాల్గొన్న సిడిసి చైర్మన్ గడిల రామ్ రెడ్డి.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సదాశివపేట మండల సీడీసీ చైర్మన్ గడిల రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ చేసి ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించారు. ఈ క్రమంలో సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలం, మాచిరెడ్డి పల్లి,ఇబ్రాహీంబాద్ గ్రామాల్లో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి ఇందిరమ్మ గృహాలకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సదాశివపేట ఎంపీడీవో లక్ష్మీ, హౌసింగ్ డి ఈ మాధవరెడ్డి, ఏ ఈ రేష్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న, ఒగ్గు శ్రీనివాస్, గ్రామస్తులు బలరాం శీను, హాజీ, కే శ్రీను, మాచిరెడ్డి పల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ,మాణిక్ రెడ్డి, ఒగ్గు శ్రీనివాస్, గ్రామస్తులు మాజీ సర్పంచ్ యేసయ్య, కృష్ణ, జగన్, సురేష్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, రెండు గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై వినతి పత్రాలు స్వీకరించిన ఎమ్మార్వో

**• రెవెన్యూ సదస్సులో పాల్గొన్న ఎమ్మార్వో, ఎమ్ పి డి ఓ.**

**• రెవెన్యూ సదస్సులో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించిన గడిల.**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):**సంగారెడ్డి జిల్లా సదాశివపేట మండలంలోని ఆరూరు గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించిన ఎమ్మార్వో, ఎమ్ పి డి ఓ లు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న భూ సమస్యలపై వినతీ పత్రాలు స్వీకరించి పరిష్కారం మార్గం చూపుతామని హామీ ఇచ్చారు. అలాగే ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమాన్ని సీడీసీ చైర్మన్ గడిల రామ్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సరస్వతీ, ఎంపీడీవో లక్ష్మీ, డి ఈ మాధవ రెడ్డి, ఏఈ రేష్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధన్న, ఒగ్గు శ్రీనివాస్ ఆరూరు గ్రామస్తులు గ్రామ సర్పంచ్ మధు,గ్రామపంచాయతీ సెక్రటరీ,మేదరి విటల్, మానయ్య, సదాశివుడు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణతోనే మానవ మనుగడ

**• ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్**



**భూపాలపల్లి, జూన్ 5 (పిసి డబ్ల్యూ న్యూస్):** పర్యావరణంతోనే మానవ మనుగడ ముడిపడి ఉందని, పర్యావరణాన్ని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి గౌరవనీయులు ఎస్.ఆర్.దిలీప్ కుమార్ నాయక్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అనంతరం మొక్కలు నాటారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న గౌరవనీయులు జడ్జి మాట్లాడుతూ కాలుష్య కారకాలైన పరిశ్రమల వ్యర్థాలు, ట్రాన్స్పోర్టేషన్ మరియు అడవుల నరికివేతపై దృష్టి సారించాలన్నారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలన్నారు. సాలిడ్ వేస్ట్ మానేజ్మెంట్ సరిగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి.శ్రావణ్ రావు , స్పెషల్ పి.పి విష్ణువర్ధన్ రావు , అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ఇందారపు శివకుమార్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్స్ శ్రీమతి కంప అక్షయ గారు, జి. ప్రియాంక న్యాయవాదులు మంగళపల్లి రాజ్ కుమార్ సంగేమ్ రవీందర్ రజినీకాంత్ భూపాలపల్లి ఎస్. ఐ. రమేష్ కోర్టు సిబ్బంది, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం ర్యాలీ...




**కరీంనగర్,జూన్05(పీసీబ్ల్యూ న్యూస్):** ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని స్వదేశీ జాగరన్ మంచ్, వాకర్స్ ఆధ్వర్యంలో గురువారం రోజున డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియం కరీంనగర్లో పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన ర్యాలీ నిర్వహించారు.ప్లాస్టిక్ వ్యర్థాల ద్వారా వచ్చే వివిధ రకాల వ్యాధులు మానవ మనగడకే ప్రమాదకరమని, అలాగే చెట్లను నాటిపచ్చదనాన్ని పెంపొంది ంచుకుంటే పర్యావరణాన్ని కాపాడవచ్చని వారు తెలిపారు. ఈ సందర్భంగా స్టేడియం లో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర కన్వీనర్ సిఏ హరీష్ బాబు, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు గుడిపాటి రమణారెడ్డి, అన్నమనేని సుధాకర్ రావు, డాక్టర్ అమర్నాథ్ పెంచాల కిషన్ రావు, హార్ట్ ఫీట్ వాకర అసోసియేషన్ ప్రవీణ్, యోగా కోచ్ కిష్టయ్య, శ్రీరామ మహర్షి,యోగ గురువు కుమార్ మహర్షి, పెద్ద సంఖ్యలో వాకర్స్ పాల్గొన్నారు.

# 8న గోదావరిఖనిలో జరుగు టియుసిఐ పెద్దపెల్లి జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయండి!

- కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలి.
- కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలి.
- టియుసిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్, జిల్లా నాయకులు గూడూరు వైకుంఠం మార్త రాములు






**గోదావరిఖని,జూన్05(పీసీడబ్ల్యూ న్యూస్):** జూన్ 5 గురువారం రోజున ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా(టియుసిఐ) ఆధ్వర్యంలో గోదావరిఖని ఎన్టిపిసి లలో మహాసభల కరపత్రాల ఆవిష్కరణ జరిగింది ఈ సమావేశాలలో టి యు సి ఐ, రాష్ట్ర కమిటీ సభ్యుల తోకల రమేష్, జిల్లా నాయకులు గూడూరు వైకుంఠం మార్త రాములుమాట్లాడుతూ జూన్ 8వ తేదీన గోదావరిఖనిలో జరుగు టియుసిఐ పెద్దపెల్లి జిల్లా ప్రథమమహాసభను జయప్రదం చేయాలని జిల్లా కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ప్రధానంగా ఈ మహాసభలో సంఘటిత అసంఘటిత రంగ కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల తో పాటు కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను చర్చించి, భవిష్యత్ పోరాటాలు రూపొందించుకునేందుకు ఈమహాసభ జరుగుతుందన్నారు. విద్యుత్ రంగంలో లిపనిచేస్తున్న సుమారు 20వేల,మందిఆర్టీషన్ కార్మికులను, రెగ్యులర్ ఉద్యోగులుగా,గుర్తించి కన్వర్షన్ చేయాలన్నారు, ఒకేసంస్థలో రెండు రకాల సర్వీస్ రూల్స్ చట్టవ్యతిరేఖమని, స్టాండింగ్ రూల్స్ ను ఎత్తివేసి, ఏ పి ఎస్ ఈ బి సర్వీస్ రూల్స్ అమలుచేయాలన్నారు, 7ఏళ్ళు గడుస్తున్నా ఆర్టీషన్ కార్మికులు ఎలాంటి,ప్రమోషన్స్ ఇవ్వలేదన్నారు,తక్షణమే 20వేల మంది,ఆర్టీషన్ కార్మికులకు ప్రమోషన్స్ వర్తింప చేయాలన్నారుగత 8 సంవత్సరాలుగా సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెరగలేదు, వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం జీతాలు పెంచాలని కోరారుసంఘటిత, అసంఘటిత రంగ కార్మికులకి కనీస వేతనం 26వేల రూపాయల వేతనాన్ని ఇవ్వాలనికార్మికులకు సామాజిక భద్రత కల్పించాలని,కనీస పెన్షన్ 9,000 వేల రూపాయలు ఇవ్వాలనీ, హమాలి గ్రామపంచాయతీ,ఆటో మోటార్ కార్మికులు, కేజీబీవీ, స్కీం వర్కర్లైన ఆశ,అంగన్వాడి మధ్యాహ్న భోజనం తదితర రంగాల కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వ రంగం సంస్థలైనమున్సిపల్, ప్రభుత్వ ఆసుపత్రులు,కలెక్టర్ ఆఫీసులలో,పనిచేస్తున్న గార్డెన్ వర్కర్స్, తదితర రంగాల కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. పాల్గొన్నారు. ఎనిమిదో తేదీన గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరుగు పెద్దపెల్లి జిల్లా మహాసభలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని జయప్రదము చేయాలని పిలుపునిచ్చారు లిఇంకా ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా నాయకులు కలవల రాయమల్లు, ఇనుగాల రాజేశ్వర్, మాట్ల సమ్మయ్య, పులిపాక రాజేందర్, రాజయ్య, తూళ్ళ శంకర్, మాటేటి పోషం, దీక్షా కుమారి, లక్ష్మి, దుర్గ, సాయి, శేఖర్ పాల్గొన్నారు.



## వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన ఆదిత్యరెడ్డి

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** పెద్దకంజర్ల గ్రామంలోని మల్లారెడ్డి గార్డెన్ లో జరిగిన వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను శ్రీనిధి, శ్రీనివాస్ ను తెలంగాణ ప్రోటోకాల్ చైర్మన్ ఆదిత్యరెడ్డి ఆశీర్వదించారు. పుష్పగుచ్చం అందించి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆదిత్యరెడ్డి మాట్లాడుతూ పెళ్లి అనేది దేవుడు మానవాళికి ఇచ్చిన గొప్ప బహుమతనీ, ఇది ఒక పురుషుడు మరియు స్త్రీని ఒకే శరీరంగా మార్చుతుందనీ, ఒకరితో ఒకరు ప్రేమ, సహనం, ఓర్పు ద్వారా బలమైన బంధాన్ని ఏర్పరుచుకుంటారనీ, ఇది కేవలం రెండు వ్యక్తుల మధ్య బంధం కాదు, కానీ దేవుని ప్రేమ, ఆశీర్వాదాల యొక్క ప్రతీకనీ, పెళ్లి అనేది కుటుంబం, సమాజానికి చాలా అవసరం, ఇది సాన్నిహిత్యం, మద్దతు, ప్రేమను అందిస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్, రాకేష్, అత్తర్, రాజేష్, రిషిల్, మనోజ్, విక్కీ, ఆదిత్య, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ ఒక ఆపరేషన్ కాదు... ఒక భావోద్వేగానికి రూపం... బాధితుల పట్ల బాధ్యతకు సంకేతం...

- ఇండియన్ ఆర్మీ పవర్ ఏంటో, యుద్ధం భయం ఏమిటో పాకిస్తాన్ రుచి చూసింది..
- మన శక్తి ప్రపంచానికి తెలిసింది..
- అంతర్జాతీయ వ్యవహారాల,టీవీ విశ్లేషకులు, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ గిరిధర్ మామిడి...





**కరీంనగర్,జూన్05(పీసీడబ్ల్యూ న్యూస్):** ఆపరేషన్ సిందూర్ అనే పేరుకు ఉన్న అర్థం అత్యంత భావోద్వేగపూరితమైనదని, ఈ పేరును ఎంపిక చేయడంలో భారత ప్రభుత్వం చూపిన సామాజిక స్పర్శ, మానవీయ దృక్పథం, న్యాయం పట్ల ఉన్న నిబద్ధత స్పష్టంగా కనిపిస్తాయని,అందుకే ఆపరేషన్ సింధూరం ఒక ఆపరేషన్ కాదని, ఒక భావోద్వేగానికి రూపం , బాధితుల పట్ల బాధ్యతకు సంకేతం లాంటిదని అంతర్జాతీయ వ్యవహారాల , టీవీ విశ్లేషకులు, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ గిరిధర్ మామిడి అన్నారు. ప్రజ్ఞాభారతి, వైశ్య సేవా కేంద్రం ఆధ్వర్యంలో ఆపరేషన్ సింధూర్ (సీజ్ ఫైర్) అంశంపై కరీంనగర్లోని వైశ్య భవన్లో అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పేరు వెనుక ఉన్న గాఢమైన భావన ను ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. 'సిందూర్' అంటే భారత సాంప్రదాయంలో ఒక మహిళ భర్త బతికివున్న ప్రతీక కు నిదర్శనం లాంటిదని, అది ఆమె గౌరవానికి, భద్రతకు, భార్యగా ఉన్న స్థానానికి చిహ్నంగావ్యవహరించబడుతుందన్నారు. పహల్గామ్ లో ఉగ్రవాదులు కేవలం పురుషులనే లక్ష్యంగా చేసుకుని 26 మందిని అత్యంత కిరాతకంగా హత్య చేయడం వలన, అనేక మంది స్త్రీలు ఒక్కసారిగా వితంతువులయి, సింధూరం కోల్పోయినవారయ్యారన్నారు. ఈ విషాదంలో మహిళలకు జరిగిన అన్యాయాన్ని గుర్తు చేస్తూ, ఆపరేషన్ సిందూర్ అనే పేరు ఎంపిక చేశారని తెలిపారు.ఇది కేవలం సైనిక ప్రతీకార చర్యకే కాదు,ఒక సాంఘిక న్యాయం కోసం భారత సైన్యం చేసిన ప్రయత్నానికి గుర్తు లాంటిదన్నారు. దీనివల్ల దేశం మొత్తానికి, ముఖ్యంగా బాధిత మహిళలకు , ఒక భద్రతా భరోసా ఇచ్చే ప్రయత్నం జరిగిందన్నారు. భారత సైన్యం బాధితులను మరచిపోకుండా వారికోసం నిలబడుతున్న తీరును చూసి దేశం మొత్తం గర్వపడుతుందన్నారు. భారతదేశ - పాక్ యుద్ధ వాతావరణ నేపథ్యంలో ముఖ్యంగా మన ఆయుధ సంపత్తి అందరినీ అబ్బురపరిచాయన్నారు. పాకిస్తాన్లో ఉన్న తీవ్రవాద స్థావరాలన్నీ కచ్చితత్వంతో నేలమట్టం చేసిన ఘనత ఇండియన్ ఆర్మీకి దక్కుతుందన్నారు. అందుకే దేశంలో అందరి నోటా "సెల్యూట్ టు ఇండియన్ ఆర్మీ " అని ఒకే మాట వినిపించిందన్నారు. అమెరికా ఆఫ్ఘనిస్తాన్ పై దశాబ్దాలు యుద్ధం చేసి కంట్రోల్ లోకి తెచ్చుకోలేకపోయిందని, రష్యా ఉక్రెయిన్ పై మూడు సంవత్సరాలుగా యుద్ధం చేసి కంట్రోల్ లోకి తెచ్చుకోలేక పోయిందన్నారు. టర్కీ, చైనా లాంటి దేశాలు దొంగ చాటుగా పాకిస్తాన్కు అన్ని విధాలా సహకరించిన భారత్ ఆపరేషన్ సింధూర్ తో కేవలం 25 నిమిషాల ట్రయల్ వార్ మాత్రం చూపించి పాకిస్తాన్నీ అష్టదిగ్బంధనం చేసి కంట్రోల్లోకి తెచ్చి, కాలభేరానికి వచ్చేటట్లు చేసిందన్నారు. యుద్ధంలో ప్రాణాలకు తెగించి పాకిస్తాన్ వెన్నులో వణుకు పుట్టించిన భారతదేశ త్రివిధ దళాలకు అశేష పనితీరుపై సర్వత్ర అభినందనలు , విజయ నీరాజనాలు వెల్లువత్తాయ అన్నారు. సీజ్ ఫైర్ విషయంలో భారతదేశం వ్యూహాత్మకంగా వ్యవహరించిందన్నారు. రాజు అంటే శత్రువులను చంపడమే కాదు తన దేశాన్ని ఎలా రక్షించుకోవాలన్నా రాజనీతి తెలిసి ఉండాలని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. ప్రపంచానికి దేశం యొక్క శక్తి సామర్థ్యాలను చూపించి , మెప్పించి ఒకింత ఉలికిపాటు గురి చేయగలిగే లాజిక్ తెలిసి ఉండాలని, సంవత్సరాలు యుద్ధం చేసి తన దేశ ఆర్థిక వ్యవస్థను మానసిక స్థితిని దిగజార్చకుండా, తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో గెలుపును అందుకోగలిగే బుద్ధి కుశలత ఉండాలని తెలిపారు. అలాంటి దిశలోనే భారత ప్రభుత్వం నడిచిందని, మన శక్తి ప్రపంచానికి తెలిసేలా చాటి చెప్పారన్నారు.యుద్ధం ముగియలేదని ఇది తాత్కాలిక విరామమే న్నారు. ఇట్టి కార్యక్రమంలో ప్రజ్ఞాభారతి అధ్యక్షులు సముద్రాల నాగేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు ఎల్ రాజా భాస్కర్ రెడ్డి, సీఏ నిరంజనా చారి, కార్య దర్శి మందల నగేష్ రెడ్డి, వైశ్య సేవ కేంద్రం అధ్యక్షులు చిదుర సురేష్, కార్యదర్శి పెద్ది విద్యాసాగర్, సత్యనారాయణ రెడ్డి, మురళి.

## పర్యావరణ పరిరక్షణ మనందరి భాద్యత:అదనపు కలెక్టర్

**రామగుండం:జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** పర్యావరణ పరిరక్షణ మనందరి భాద్యత అని అదనపు కలెక్టర్, కమిషనర్ (ఎఫ్ఎసి) జె. అరుణ శ్రీ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం కాలుష్య నియంత్రణ మండలి నేతృత్వంలో రామగుండం నగర పాలక సంస్థ, సింగరేణి కాలరీస్ కంపనీ, ఎన్టిపిసి, అల్ట్రా టెక్ సిమెంట్ కంపనీ , జిపిపిపిపిజి స్వచ్ఛంద సంస్థ లతో కలిసి సంయుక్తంగా నిర్వహించిన ర్యాలీ లో ముఖ్య అతిధిగా కమిషనర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పర్యావరణానికి హాని చేసే ప్లాస్టిక్ వాడకూడదని అన్నారు. చెట్లను పెంచాలని, పర్యావరణంపై దుష్ప్రభావం పడకుండా కాలుష్యాన్ని నివారించే చర్యలు చేపట్టాలని అన్నారు. కాగా గోదావరిఖని ప్రదాన చౌరస్తా నుండి కోదండ రామాలయం వరకు భారీ గా ర్యాలీ నిర్వహించి అనంతరం మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా బట్ట తో చేసిన పర్యావరణ హిత సంచులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ బిక్షపతి, నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి, సింగరేణి అధికారి డెనిల్ కుమార్, ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారి వి . శుక్లా , ఎన్ టి పి సి అధికారి కె వి రావు , అల్ట్రా టెక్ సిమెంట్ జి ఎం ఎస్ రెడ్డి , కాలుష్య నియంత్రణ మండలి అధికారులు వీరేష్ , కనక జ్యోతి , రామగుండం నగర పాలక సంస్థ అధికారులు కుమార స్వామి , శంకర్ రావు , మెప్మా టి ఎం సి రజనీ , సి ఓ లు , ఆర్ పి లు , మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## సంస్థాగత నిర్మాణాలను బలపరుచుదం

**కామారెడ్డి, జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంస్థాగత నిర్మాణాలను మరింత బలోపేతం చేద్దాం, ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవం జూలై 7 ను గ్రామాలు, మండలాలలో ఘనంగా జరుపుదాం. కామారెడ్డి జిల్లా సమావేశంలో జిల్లా పర్యవేక్షకులు,మంథని సామ్యేల్ మాదిగ అన్నారు.

# పుణ్యక్షేత్రాలకు, విహారయాత్రలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

- ప్రజలు టూర్ ప్యాకేజీలను సద్వినియోగం చేసుకోవాలి: భూపాలపల్లి డిపో మేనేజర్ ఇందు



**భూపాలపల్లి, జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్):** పుణ్యక్షేత్రాల దర్శనం కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) అందిస్తున్న టూర్ ప్యాకేజీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి డిపో మేనేజర్ ఇందు గారు కోరారు. గురువారం భూపాలపల్లి ఆర్టీసీ డిపోలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ ప్యాకేజీల వివరాలను వెల్లడించారు.ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ ఐదు ప్రత్యేక రూట్లలో బస్సులను నడపాలని నిర్ణయించి ంది. ఈ టూర్ ప్యాకేజీల ద్వారా భక్తులు మరియు పర్యా టకులు తక్కువ ఖర్చుతో, సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చు.కింద ఇచ్చిన ప్యాకేజీల వివరాలను గమనించగలరు: టూర్ 1 (ఒక రోజు) భూపాలపల్లి నుండి కొమురవెల్లి, కొండపో చమ్మ, వేములవాడ, కొండగట్టు, ధర్మపురి పుణ్యక్షేత్రాలను సందర్శి ంచి రాత్రికి భూపాలపల్లికి ఎక్స్ప్రెస్ బస్సు చేరుకుంటుంది.చార్జీలు ఒక్కొక్కరికి రూ. 680/- (రానుపోను)టూర్ 2 (ఒక రోజు): భూపాలపల్లి నుండి భద్రాచలం, పర్ణశాల, మల్లూరు దేవాలయాలను సందర్శించి రాత్రికి భూపాలపల్లికి ఎక్స్ప్రెస్ బస్సు చేరుకుంటుంది. చార్జీలు: ఒక్కొక్కరికి రూ. 700/- (రానుపోను) టూర్ 3 (ఒక రోజు): భూపాలపల్లి నుంచి నాగార్జున సాగర్ ప్రాజెక్టును సందర్శించి రాత్రికి భూపాలపల్లికి ఎక్స్ప్రెస్ బస్సు చేరుకుంటుంది.చార్జీలు: ఒక్కొక్కరికి రూ.770/- (రానుపోను) టూర్ 4 (రెండు రోజులు): భూపాలపల్లి నుండి బీజపల్లి ఆంజనేయ స్వామి ఆలయం, ఆలంపూర్ జోగులాంబ దేవాలయాలను సందర్శించి మరుసటి రోజు రాత్రికి భూపాలపల్లికి సూపర్ లగ్జరీ బస్సు చేరుకుంటుంది. చార్జీలు: ఒక్కొక్కరికి రూ. 1700/- (రానుపోను) టూర్ 5 (రెండు రోజులు): భూపాలపల్లి నుండి విజయవాడ కనకదుర్గ అమ్మవారి దేవాలయం, అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామిని సందర్శించుకొని మరుసటి రోజు రాత్రికి భూపాలపల్లికి సూపర్ లగ్జరీ బస్సు చేరుకుంటుంది.చార్జీలు: ఒక్కొక్కరికి రూ. 2150/- (రానుపోను) ఈ ఆర్టీసీ సేవలను ప్రజలు తప్పనిసరిగా వినియోగించుకోవాలని డిపో మేనేజర్ ఇందు కోరారు.మరింత సమాచారం కోసం, సంప్రదించండి 9959226707, 9701967519, 9849425319, 9908336391

# బక్రీదు పండుగను ప్రశాంతంగా సజావుగా నిర్వహించుకుందాం...



- కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో

**మహబూబాబాద్ జిల్లా, జూన్ 05(పి.సి.డబ్ల్యూ న్యూస్):** బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరం సహకారం అందించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, కోరారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలో బక్రీద్ పండగను పురస్కరించుకొని అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి,లతో కలిసి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో, ముస్లిం సోదరులతో హిందువులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గోవధ నిషేధంగా పేర్కొన్నారు. గోమాతను పరిరక్షించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి వివాదాలు వచ్చిన పరిష్కరించుకోవాలి కానీ వివాదాలకు చోటియ్య రాదన్నారు. పోలీస్ శాఖ విస్తృతంగా తనిఖీలు చేపడుతుందని చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేయడం జరిగిందని గోవులను రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.పండుగను పురస్కరించుకొని మాంసపు విక్రయాల వద్ద మున్సిపల్ సిబ్బంది పారిశుధ్య మెరుగు కు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రశాంత వాతావరణంలో బక్రీదు పండుగను విజయవంతంగా నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరి సహకారం ఉండాలన్నారు.ఈ సమావేశంలో డీఎస్పీ తిరుపతిరావు, పశువైద్య అధికారి డాక్టర్ కిరణ్ కుమార్, మైనారిటీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, డిపిఓ హరిప్రసాద్, ఆర్టీవో సాయి చరణ్, మున్సిపల్ కమిషనర్లు తొర్రూరు డోర్నకల్ మరిపేడ పి శాంత కుమార్, నరేష్ రెడ్డి, ఉదయ్, సంబంధిత మైనారిటీ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సంఖ్య పెంపు లక్ష్యంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించాలి

**● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి, జూన్ 5 (పిసి డబ్ల్యూ న్యూస్):** గురువారం ఐడిఓసి కార్యాలయంలో జూన్ 6 నుండి 19వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంపై విద్యా, సంక్షేమ శాఖలు, డిఆర్డీఓ, పంచాయతి, కార్మిక, మున్సిపల్, మెప్మా తదితర శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో "బడిబాట" కార్యక్రమాన్ని జూన్ 6 నుండి 19 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణకు 6 నుండి 19వ తేదీ వరకు తయారు చేసిన షెడ్యూల్ ప్రకారం విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించి బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉచిత యూనిఫామ్, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, మధ్యాహ్న భోజన సౌకర్యాలు కల్పిస్తున్నామని ఇవన్నీ ప్రజలకు తెలియచెప్పి అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా అవగాహన కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ పాఠశాలాలల్లో విద్యార్థుల నమోదులు పెంచాలన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో విద్యకు ప్రాధాన్యత ఇచ్చేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. ఈ సంవత్సరం జిల్లాలో మొత్తం 450 పాఠశాలలు ఉండగా, అందులో 34 పాఠశాలల్లో విద్యార్థులు నమోదు కాలేదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ద్వారా విద్యా బోధన జరుగుతుందని ప్రజల్లో అవగాహన కల్పించాలని వివరించారు.

**ప్రధాన కార్యక్రమాలు:** జూన్ 6వ తేదీన గ్రామసభలు నిర్వహించి, ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంపై పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించాలని తెలిపారు. 7వ తేదీన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను పంపాలని, బడి ఈడు పిల్లల వివరాలు సేకరించి గ్రామ విద్యా రిజిస్టర్ లో నమోదులు చేయాలన్నారు. 8 నుండి 10వ తేదీ వరకు డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించి ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని తెలిపారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించి భవిత కేంద్రాలలో చేర్పించాలని సూచించారు. జూన్ 11: పాఠశాల నిర్వహణ కమిటీలు, గ్రామ సమాఖ్యలు, గ్రామ పెద్దలు తదితరులతో సమావేశం నిర్వహించి 6 నుండి 10 వ తేదీ వరకు జరిగిన కార్యక్రమాలు పరిశీలన చేయాలన్నారు. బడి బయటి పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలని తెలిపారు. జూన్ 12: విద్యా లయాలు ప్రారంభం అవుతున్న సందర్భంగా పండుగ వాతావరణంలో విద్యార్థుల ను ఆహ్వానం పలకాలని తెలిపారు. పేరెంట్ టీచర్ మీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. పాఠ్య, నోట్ పుస్తకాలు పంపిణీ చేపట్టి విద్యార్థులను అభినందించాలని సూచించారు. జూన్ 13: సామూహిక అక్షర అబ్యాసం కార్యక్రమా లు నిర్వహించాలన్నారు. ప్రజా ప్రతినిధులు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు. బాలసభలు నిర్వహించాలని తెలిపారు.



పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విద్య యొక్క ప్రాధాన్యత ను వివరించాలన్నారు. జూన్ 16: శాస్త్ర ప్రదర్శనలు, డ్రాయింగ్, కథల పోటీలుతో పాటు విద్యార్థుల కమ్యూనిటి సభ్యులు ప్లే కార్డ్స్, స్లొగన్స్ తో ప్రదర్శన చేయాలని తెలిపారు. విద్యార్థులకు ఐ కెన్ రీడ్ లేదా ఐ కెన్ కౌంట్ వంటి గుర్తింపు బ్యాడ్జ్ ఇవ్వాలన్నారు. జూన్ 17: విద్య, బాలల హక్కులపై అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక అవసరాలున్న పిల్లలను గుర్తించి, పాఠశాలల్లో నమోదు చేయాలని తెలిపారు. విద్యార్థుల హాజరు రిజిష్టర్ పక్కాగా నిర్వహించాలని తెలిపారు. నూరి5 శాతం నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలకార్మికులు లేకుండా చూడాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కమ్యూనిటి సభ్యులు ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు కల్పించే సౌకర్యాలు వివరించాలన్నారు. 10, ఇంటర్ పాసైన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఆహ్వానించి విద్య యొక్క ప్రాధాన్యత వివరించాలన్నారు. సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల కు, కెజిబివి విద్యార్థులకు అందించే సౌకర్యాలు తల్లిదండ్రులకు వివరించాలని తెలిపారు. బాలికలకు. కల్పిస్తున్న స్పెషల్ డిఫెన్సె కార్యక్రమాలు, బాలికల రక్షణకు కల్పిస్తున్న హక్కులు, చట్టాలు తెలియ చేయాలని తెలిపారు. జూన్ 18: పాఠశాలల్లో డిజిటల్ సౌకర్యాలు, చెట్లు పెంపకం, కిచెన్ గార్డెన్స్ నిర్వహణ చేయాలన్నారు. జూన్ 19: ముగింపు రోజున స్పోర్ట్స్ డే చేయాలని, ఆటలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందచేయాలని తెలిపారు. బడిబాటలో నమోదు అయిన విద్యార్థులు వివరాలు ప్రతి రోజు ఆన్లైన్ చేసేందుకు మండల, జిల్లా స్థాయిలో ఇంచార్జ్ లను నియమించాలని తెలిపారు. సంక్షేమ వసతి గృహాలు, కెజిబివిల్లో బడి బాట డెస్క్ ఏర్పాటు చేయాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల చిన్నారుల జాభితా సేకరించి బడి ఈడు వయసున్న ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళా సమాఖ్యలు సమావేశంలో అవగహన కల్పించాలని, తద్వారా ప్రభుత్వ బడులల్లో చేర్పించాలని ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈవి రాజేందర్, డిఆర్డీఓ బాల కృష్ణ, ఎస్సి, ఎస్టీ సంక్షేమ అధికారులు సునీత, రాజరత్నం, వైద్యశాఖ అధికారి డా మధు సూదన్, కార్మిక శాఖ అధికారి వినోదా, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మెప్మా పిడి రాజేశ్వరి, మండల విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్ నగరపాలక సంస్థను 66 డివిజన్లుగా ప్రకటించిన డీ లిమిటేషన్ ముసాయిదా...

**● పూర్తిగా అశాస్త్రీయంగా అసంబద్ధంగా ఉంది ● భారతీయ జనతా పార్టీ పక్షాన ముసాయిదాను వ్యతిరేకిస్తున్నాం ● మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు**

**కరీంనగర్,జూన్05(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో గురువారం రోజు బీజేపీ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ మరియు ఎంఐఎం పార్టీ కక్షపూరితంగా కుట్ర చేసి బలమైన ప్రతిపక్షం ఉన్నచోట వారు మాత్రమే లబ్ధి పొందడానికి డివిజన్లను విభజన చేశారని మండి పడ్డారు. ప్రజా క్షేత్రంలో కొట్లాడటం చేతకాక...ప్రత్యర్థులను ఎదుర్కోలేక డీ లిమిటేషన్ పక్రియలో కుట్రలు చేశారని ద్వజమెత్తారు. కరీంనగర్ లో ఏ ఎన్నికలు వచ్చినా భారతీయ జనతా పార్టీ విజయం సాదిస్తుందని బీజేపి వైపే ప్రజలు ఉన్నారని భావించి ఎలాగైనా అడ్డుకోవాలని కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కుట్రలకు తెరలేపారని నిప్పులు చెరిగారు. నగరపాలక సంస్థ అశాస్త్రీయంగా విడుదల చేసిన డివిజన్ల విభజన ముసాయిదాను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందంటేనే ఎంఐఎం అధికారంలోకి వచ్చినట్లేనని మండపడ్డారు. 2005 లో తొమ్మిది మంది ఎంఐఎం కార్పోరేటర్లు గెలిచేలా డివిజన్ల విభజన చేసి ఎంఐఎం పార్టీకి డిప్యూటీ మేయర్ పదవిని కట్టబెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని మండిపడ్డారు. దాని కొనసాగింపుగానే 2025 లో మళ్లీ ఎంఐఎం పార్టీకి మేయర్ పీఠం కట్టబెట్టే కుట్రలో భాగంగా కాంగ్రెస్ పార్టీ మరోసారి డివిజన్ల విభజను అశాస్త్రీయంగా చేయడం జరిగిందని అన్నారు. ఎంఐఎం పార్టీకి కరీంనగర్ కార్పోరేషన్ కట్టెబెట్టే కుట్ర కాంగ్రెస్ పార్టీ చేస్తుందని నిప్పులు చెరిగారు. ఈ మోసపూరిత చర్యను బారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఆక్షేపించడం జరుగుతుందని తెలిపారు. కరీంనగర్ లో జరిగిన అభివృద్ధి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైన తర్వతా స్మార్ట్ సిటీకి నిధులు తీసుకోచ్చి గత 5 సంవత్సరాల కాలంలో నగరాన్ని చాలా గొప్పగా అభివృద్ధి చేశారని అన్నారు. నగరం సుంధరంగా తయారైందన్న విషయం ప్రజల కళ్లకు కనబడుతుందని తెలిపారు. ఈ అభివృద్ధిని చూసి నగర ప్రజలంతా మళ్లీ బండి సంజయ్ కుమార్ నేతృత్వంలో నగరపాలక సంస్థ ఉన్నట్లయితే ఇంగా గొప్పగా అభివృద్ధి చెందుతుందనే ఆశతో ప్రజలు బీజేపి వైపు చూస్తుంటే దాన్ని ఒర్వలేక తట్టుకొక కాంగ్రెస్ పార్టీ, ఎంఐఎం పార్టీ నాయకులు తెరచాటు ఒప్పందాలు పెట్టుకొని డివిజన్లను అశాస్త్రీయంగా విభజన చేసి నగర ప్రజలను మరో మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. స్మార్ట్ సిటీ నిధులే కాకుండా బండి సంజయ్ కుమార్ గత ఐదు సంవత్సరాల కాలంలో అమృత్ పథకంలో రు 132 కోట్ల నిధులతో నగర ప్రజలకు ప్రతిరోజు మంచినీటి సౌకర్యం కల్పించింది కేంద్ర ప్రభుత్వం చొరవే అన్నారు. అదే విధంగా అమృత్ 2 పథకంలో విలీన గ్రామాలకు సంబంధించీ రూ 147 కోట్ల నిధులు తెచ్చి ప్రస్తుతం విలీన గ్రామాల ప్రజలకు త్రాగు అందించడానికి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఇట్టి విషయాలను నగర ప్రజలు పూర్తిస్థాయిలో గమనిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాల సహకారం నగర పాలక సంస్థకు లేకున్నా నిధులు మంజూరు చేయకున్న నగరం ఇంత గొప్పగా అభివృద్ధి చెందింది అంటే అది కేవలం కేంద్ర మంత్రి బండి సజయ్ కారణం అని ప్రజలు పూర్తి స్థాయిలో విశ్వసిస్తున్నారని కొనియాడారు. ప్రజలకు సేవలు అందించే కేంద్ర మంత్రిని ఎదో విదంగా సైడ్ ట్రాక్ చేయాలని డివిజన్లను వారికి అనుకూలంగా చేస్కోని భారతీయ జనతా పార్టని అడ్డుకునే కుట్ర చేస్తున్నారని అన్నారు. ఈ కుట్రలో భాగంగానే నగరపాలక సంస్థ డివిజన్ల డీ లిమిటేషన్ ప్రక్రియ అశాస్త్రీయంగా చేశారని మండి పడ్డారు. కరీంనగర్ లో ఏ సమస్య



పరిష్కారం కావాలన్నా ప్రజలకు మెరుగైన సేవలు అంశాలన్నా మంచి సౌకర్యాలు కలగాలన్నా భారతీయ జనతా పార్టీ వల్లే సాధ్యమన్నారు. ఏళ్ల తరబడి డంపు యార్డు కంపుతో ఇబ్బందులు పడుతూ అనారోగ్యాలకు గురౌతున్న నగరపాలక సంస్థ డంపింగ్ యార్డు సమస్య కూడ భారతీయ జనతా పార్టీ వల్లే సాధ్యమౌతుందని తెలిపారు. గత బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలకవర్గంలో ఏనాడు డంపు యార్డును తొలగించాలనే ఆలోచన చేయలేదని నిప్పులు చెరిగారు. గత కొద్దిరోజుల క్రీతమే కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ డంపు యార్డును సమూలంగా ప్రక్షాలన చేయాలని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహార్ లాల్ కట్టర్ ని తీసుకొచ్చి డంపుయార్డు శాశ్వత పరిష్కారం చేసే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వం నుండి డంపు యార్డు ప్రక్షాలన కోసం నిధులు రావడం జరుగుతుందని తెలిపారు. దీంతో ఎంతొ కాలంగా ప్రజలు ఎదుర్కుంటున్న సమస్య పరిష్కారం కాబోతుందని తెలిపారు. కరీంనగర్ లోని రైల్వే స్టేషన్ ను గొప్పుగా అధునీకరించి ప్రజలకు సౌకర్యం కలిగిందంటే దానికి కారణం బండి సంజయ్, భారతీయ జనతా పార్టే కారణం. ఇవన్ని చూసి ఒర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంఐఎం పార్టీతో పొత్తు పెట్టుకొని డివిజన్లను విభజన చేశారని తెలిపారు. అశాస్త్రీయంగా, అసంబందంగా చేసిన డివిజన్ల విభజనను జిల్లా కలెక్టర్, కమీషనర్లు మార్చేందుకు చొరవ తీస్కోవాలని డిమాండ్ చేశారు. ఎక్కడెక్కడైతే కుట్రలకు తెరలేపారో అక్కడ న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా డీ లిమిటేషన్ చేసి ప్రజల ముందు ఎన్నికలకు పోవాలని డిమాండ్ చేశారు. అధికారులను అడ్డం పెట్టుకొని కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కుట్రలు చేస్తూ భారతీయ జనతా పార్టీ విజయాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, ఎంఐఎం, పార్టీలు ఎన్ని కుట్టలు చేసిన అడ్డుకోవాలని ప్రయత్నం చేసినా నగర ప్రజల మద్దతుతో బల్దీయాలో భారతీయ జనతా పార్టీ జెండా ఎగరవేయడం ఖాయం అన్నారు. బీఆర్ఎస్,ఎంఐఎం పార్టీలను కలుపుకొని కాంగ్రెస్ పార్టీ ఎన్ని కుట్రలకు తెరలు లేపినా బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని అన్నారు. కుట్రలు కుతంత్రాలకు తెరదింపి డివిజన్ల విభజనను శాస్త్రీయ బద్దంగా చట్టబద్ధంగా బౌండరీలను, ఓటర్లను పరిగణలోకి తీస్కోని మళ్లీ డీ లిమిటేషన్ ప్రక్రియను చేయాలని డిమాండ చేశారు. డివిజన్ల విభజన విభజన విషయంలో ఎక్కడైతే తప్పులు జరిగాయో వాటి పై భారతీయ జనతా పార్టీ తరుపున జిల్లా కలెక్టర్, కమీషనర్ ఉన్నతాధికారులకు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ నాయకులు మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేష్, మాజీ ఎంపీపీ వాసాల రమేష్, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు చొప్పరి జయశ్రీ, రాపర్తి విజయ, వంగల పవన్ కుమార్, కాసర్ల ఆనంద్ కుమార్, దుర్శేద్ అనుప్, బండ రమణారెడ్డి, తాడేపు చంద్రమౌళి, కొండపల్లి సతీష్, కొలిపాక శ్రీనివాస్, బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ నాయకులు శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# "మా" కే నామ్ సే ఏక్ " పేడ్" లాగావో... అమ్మ పేరుతో ఒక మొక్క...

**● ఎన్నో చారిత్రక విజయాలతో మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది..**

**● 11 సంవత్సరాల మోదీ ప్రభుత్వం సంకల్ప సాకారం పేరిట చేపట్టాల్సిన కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేయాలి..**

**● కర్ణాటక బిజెపి శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి అభయ్ పాటిల్...**

**కరీంనగర్,జూన్05(పీసీడబ్ల్యూ న్యూస్):** మా కే నామ్ సే ఏక్ పేడ్ లాగావో అమ్మ పేరుతో ఒక మొక్క అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ పిలుపుమేరకు జూన్ 5 నుండి ఆగస్టు 15 వరకు ప్రతి ఒక్కరు తమ మాతృమూర్తి పేరిట ఒక్క మొక్క నాటి , దాన్ని పరిరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని బిజెపి కర్ణాటక శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి అభయ్ పాటిల్ పిలుపునిచ్చారు. బిజెపి జాతీయ అధ్యక్షులు జేబీ నడ్డా ఆదేశాల మేరకు 11 సంవత్సరాల మోడీ ప్రభుత్వం – సంకల్పంతో సాకారం పేరిట చేపట్టే వివిధ కార్యక్రమాల కోసం జిల్లా కార్యశాల జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమర్థవంతమైన, నిర్ణయాత్మక నాయకత్వంలో,







వికసిత్ భారత్ లక్ష్య సహకారం దిశగా ఆత్మవిశ్వాసంతో, ఎన్నో చారిత్రక విజయాలతో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు విజయవంత పాలన పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంలో ఉన్నామని తెలిపారు. మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే 4వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని, అదేవిధంగా ఆపరేషన్ సింధు లాంటి చారిత్రక విజయంతో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుంద న్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి మూగ జయ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన కార్యక్రమాల పై నాయకులకు దిశా నిర్దేశం చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు భాస సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్, ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు మాడ వెంకటరెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, ఎర్రబెల్లి సంపత్ రావు , గుర్రాల వెంకట్ రెడ్డి, కళ్లెం వాసుదేవ రెడ్డి , వైద రామానుజం , దండు కొమరయ్య, పుప్పాల రఘు, దూలం కళ్యాణ్, ఆడిచర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## అనాథ ఆశ్రమానికి బియ్యం వితరణ

**గోదావరిఖని: జూన్05(పీసీడబ్ల్యూ న్యూస్):** గోదావరిఖని ఎన్టీపీసీ కి చెందిన హర్షిత ఎంటర్ ప్రైజెస్ ప్రముఖ వ్యాపారవేత్త తిరకాల మల్లేష్ గౌడ్ 4వ వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు గురువారం స్థానిక విఠల్ నగర్ లోని అమ్మపరివార్ అనాథ ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అనాథ పిల్లలకు నెల వారి బియ్యం, సరుకులు అందజేసి అనంతరం వారికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లేష్ గౌడ్ భార్య తిరకాల రాజేశ్వరి, కూతుర్లు హర్షిత, హారిక, బంధువులు మొగిలిపాక శ్రీనివాస్ గౌడ్, ఆశ్రమ నిర్వాహకులు నాగరాజు, కరణ్ తదితరులు పాల్గోన్నారు.

## ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్లు

**కాటారం,జూన్05(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఆధ్వర్యంలో భూపాలపల్లి జిల్లా నుండి కంటి పొరల సమస్యతో బాధపడే, 50 మంది వృద్ధులను కంటి ఆపరేషన్ కొరకు ప్రత్యేక బస్సు ఏర్పాటుచేసి వారిని కరీంనగర్ లోని చెల్మడా ఆనందరావు ఆసుపత్రికి తీసుకు వెళ్లడం జరిగింది.



# హుస్నాబాద్ - ఇందుర్తి ప్రయాణీకులకు తొలగనున్న కష్టాలు...

- పూర్తయిన హుస్నాబాద్ - ఇందుర్తి డబుల్ లేన్ రోడ్డు నిర్మాణ పనులు.
- రేపు రోడ్డును ప్రారంభించనున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్.
- 24 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన అంచనాలకు పాలనాపరమైన ఆమోదం
- బండి సంజయ్ కృషితో సీఆర్ఐఎఫ్ నిధులతో చేపట్టిన రహదారి విస్తరణ పనులు
- నిర్ణీత గడువులోపే1(5 నెలల్లోపే) రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేసిన అధికారులు.












**కరీంనగర్ జిల్లా,జూన్05(పీసీడబ్ల్యూ న్యూస్):**హుస్నాబాద్-ఇందుర్తి వెళ్లే ప్రయాణీకులకు శుభవార్త. గుంతల మయమై మట్టికొట్టుకుపోయిన సింగిల్ లేన్ రోడ్డుపై ప్రయాణిస్తూ తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొన్న ప్రయాణీకులు ఇకపై డబుల్ రోడ్డుపై హాయిగా ప్రయాణించే అవకాశం కలిగింది. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చొరవతో కేంద్ర రవాణా, జాతీయ రహదారుల సంస్థ మరియు రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి బండి సంజయ్ ఈ రోడ్డును ప్రారంభించబోతున్నారు. హుస్నాబాద్-ఇందుర్తి సింగిల్ లేన్ మట్టిరోడ్డును డబుల్ రోడ్డుగా విస్తరించింది. మొత్తం రూ.24 కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన ఈ రోడ్డు నిర్మాణ ప్రతిపాదనలకు 2022 డిసెంబర్ లో పరిపాలనాపరమైన అనుమతులు మంజూరైన విషయం తెలిసిందే. కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి(సీఆర్ఐఎఫ్) కింద నిధులు విడుదలయ్యాయి. 15 నెలల వ్యవధిలో ఈరోడ్డును నిర్మించాలని ఒప్పందం కుదిరింది. 2024 మార్చిలో డబుల్ రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. నిర్ణీత వ్యవధిలోపే డబుల్ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయడం విశేషం. హుస్నాబాద్-ఇందుర్తి డబుల్ రోడ్డు విస్తరణలో భాగంగా దాదాపు 12.05 కిలోమీటర్ల పొడువునా నిర్మాణ పనులను పూర్తి చేశారు. ఇందుర్తి నుండి నవాబుపేట, కొండాపురం, అరెపల్లి, పొట్లపల్లి గ్రామాల మీదుగా హుస్నాబాద్ వరకు ఈ రోడ్డును డబుల్ లేన్ గా విస్తరించారు. ఈ రహదారి విస్తరణలో భాగంగా 22 పైప్ కల్వర్టులను పునర్నించారు. రోడ్డు పక్కనున్న బావులకు రక్షణ గోడలను సైతం నిర్మించారు. నిర్మాణ పనులన్నీ పూర్తి చేసుకోవడంతో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ రేపు (శుక్రవారం) ఉదయం హుస్నాబాద్-ఇందుర్తి రోడ్డును ప్రారంభించనున్నారు. వ్యవసాయ భూముల నడుమ సాగే ఈ రోడ్డు ద్వారా వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్ కేంద్రాలకు రవాణా చేయడంలో రైతులకు ఎంతగానో మేలు చేయనుంది. దీంతోపాటు హుస్నాబాద్ నుండి ఇందుర్తి మధ్యనున్న గ్రామాల రవాణా వేగవంతం కావడంతోపాటు ఎంతగానో ప్రయోజనం చేకూరనుందని స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మట్టికొట్టుకుపోయి గుంతలమైన హుస్నాబాద్-ఇందుర్తి సింగిల్ రోడ్డును డబుల్ రోడ్డుగా మార్చేందుకు కృషి క్రుషి చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు ప్రత్యేక క్రుతజతలు తెలియజేశారు. నిర్ణీత సమయంలో రోడ్డు నిర్మాణం పూర్తి చేసిన కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ అధికారులకు, కాంట్రాక్ట్ సంస్థను స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## వేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

**కోరుట్ల జూన్05(పీసీడబ్ల్యూ న్యూస్):** శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ష ష్టమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవం పు రస్కరించుకొని వెంకటేశ్వర ఆల యంలో శ్రీ భూనీలా సమేత శ్రీ వేంక టేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ క ళ్యాణ మహో త్సవానికి ముఖ్య అ తిథిగా మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసా గర్ రావు సరోజనమ్మ దం పతులు హాజరైనారు. పట్టణ గ్రామీ ణ ప్రజలు స్వామివారి కళ్యాణానికి హాజరై స్వామివారి దివ్య ఆశీస్సు లు పొందారు. అనంతరం అన్న వి తరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు మహా జన్ శివకుమార్ ,మంచాల రవీం దర్, కమిటీ నిర్వాహకులు భక్తులు పాల్గొన్నారు

## ప్రెస్ క్లబ్ సభ్యులు బొల్లం రాజు పుట్టినరోజు వేడుకలు

**కోరుట్ల జూన్05(పీసీడబ్ల్యూ న్యూస్):** టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి సభ్యులు బొ ల్లం రాజు పుట్టినరోజు వేడుకలు ప్రె స్ క్లబ్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలోఅధ్యక్షుడు బూరం సంజీవ్ ,జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ఉపా ధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా, గౌరవ సలహాదారులు దా సం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జాయింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి,ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీ యుద్దీన్,కార్యవర్గ సభ్యులు పొన గని మహేందర్,కుర్ర రాజేందర్ , యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహె ల్ , హైమద్, ముత్యాల రమేష్ , బాసెట్టి హరీష్ ,విజయసాగర్, స భ్యులు బొల్లం రాజు,ఆదిల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్ తది తరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులుగా మాసుల ప్రవీణ్

**కోరుట్ల జూన్05(పీసీడబ్ల్యూ న్యూస్):** టీయూడబ్ల్యూజే(ఐజేయు) ప్రింట్ మీడియా మెట్ పల్లి గౌరవ అధ్యక్షు లుగా మాసుల ప్రవీణ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు బూరం సంజీవ్, మహమ్మద్ అజీమ్ లు తెలిపారు. అధ్యక్షుడు బూ రం సంజీవ్ ,జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ ,ఉపాధ్యక్షులు జంగం విజయ్, సాజిద్ పాషా,గౌరవ సలహాదారులు దా సం కిషన్ ,క్యాషియర్ మక్సూద్, జా యింట్ సెక్రెటరీ పుంద్ర శశికాంత్ రెడ్డి, ఆ ర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి సమీయుద్దీన్, కార్యవర్గ సభ్యులు పొనగాని మహేంద ర్,కుర్ర రాజేందర్ ,యానం రాకేష్ ,రఫీ ఉల్లా, సోహెల్ , హైమద్,ముత్యాల ర మేష్ ,బాసెట్టి హరీష్ , విజయ సాగర్, సభ్యులు బొల్లం రాజు, ఆది ల్ పాషా, ఏసవిని గణేష్ ఎండి అభిద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

**వనపర్తి:జూన్05(పీసీడబ్ల్యూ న్యూస్):**హైదరాబాద్ నార్సింగ్ శుభం క్లాసిక్ కాన్వెంక్షన్ హాల్లో ప్రభాకర్ రెడ్డి కూతురువివాహానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హాజరై లహరి, ప్రకాష్ లకు శుభాకాంక్షలు తెలిపారు. అక్షింతలు వేసి పిల్లాపాపలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. బంధుమిత్రులు పాల్గొన్నారు.



## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ మృతి పార్టీకి తీరని లోటు

- నల్లు సుధాకర్ రెడ్డి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు



**కురవి,జూన్ 05(పి.సి.డబ్ల్యూ న్యూస్):** సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గీత పనివారల సంఘం రాష్ట్ర కార్యదర్శి పోగుల శ్రీనివాస్ గౌడ్ అస్వస్థత గురువారం ఉదయం మృతి చెందారు.పోగుల శ్రీనివాస్ చిన్ననాటి నుండి సిపిఐ అనుబంధ విద్యార్థి యువజన సంఘాలలో చురుకుగా పాల్గొనీ, గత మూడు దశాబ్దాలుగా డోర్నకల్‌లో సిపిఐ పార్టీలో అనేక పదవులలో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేశారు గీతా పనివార్ల సంఘం రాష్ట్ర కార్యదర్శిగా గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు కొనసాగించారు కొరవి మరిపెడ మండల కార్యదర్శిగా పనిచేసి, ఇప్పుడు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా కొనసాగుతూ మరిపెడ దంతాలపల్లి చిన్న గూడూరు మండలాల నిర్మాణ బాధ్యులుగా పనిచేస్తున్నారు పోగుల శ్రీనివాస్ భౌతికకాయంపై ఎర్రజెండాను కప్పి పూలమాలలు వేసి విప్లవ జోహార్లు అర్పించి ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి బి అజయ్ సారధి రెడ్డి లు మాట్లాడుతూ ఆర్థికంగా ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, మిత్రులు అనేక పార్టీలు మారిన, తను నమ్మిన సిద్ధాంతం కోసం తుది విశ్వాస వీడే వరకు సిపిఐ పార్టీలో కొనసాగిన చురుకైన నాయకున్ని కోల్పోవడం సిపిఐ పార్టీకి తీరని లోటు అని అన్నారు టి డబ్ల్యూ ఐ జే యు జిల్లా అధ్యక్షులు చిత్తనూరు శ్రీనివాస్ , గుంటి సురేష్ సిపిఐ కొరవి మండల కార్యదర్శి కరణం రాజన్న బుడమ వెంకన్న కన్నే వెంకన్న పెరుగు కుమార్ చింతకుంట్ల వెంకన్న నవీన్ వరిపెల్లి వెంకన్న పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు.

## గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మీషన్లకు దరఖాస్తులు

- ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీనివాస్ శర్మ




**ఖమ్మం, జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీనివాస్ శర్మ గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం, మద్దులపల్లి గ్రామంలోని ఎస్.బి.సి.ఇ కాంప్లెక్స్ లో గల ఖమ్మం సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను బి.ఎ, బి.కాం, బి.ఎస్సీ మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సులో(ఇంగ్లీష్ మీడియం) ప్రవేశాల కోసం అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె శ్రీనివాస్ శర్మ తెలిపారు. డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ కోసం మహిళా అభ్యర్థులు తెలంగాణ ఇంటర్మీడియెట్ బోర్డ్ లేదా ఇతర గుర్తింపు పొందిన బోర్డుల ద్వారా నిర్వహింపబడిన ఇంటర్మీడియెట్(10o2) పరీక్ష 2025 లో ఉత్తీర్ణత పొంది ఉండాలి. గ్రామీణ ప్రాంత అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1,50,000, పట్టణ ప్రాంత అభ్యర్థుల వార్షిక ఆదాయం రూ.2,00,000 మించకుండా ఉండాలని ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాలలో 'బి.ఎ' లో హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, 'బి.కాం' లో కంప్యూటర్ అప్లికేషన్స్, బిజినెస్ ఎనలిటిక్స్, 'బి.ఎస్సీ' లో ఎంపిసి, ఎంపిసిఎస్, ఎంఎస్సిఎస్, ఎంబిజెడ్సి, బి.జెడ్.సి కోర్సులు అందుబాటులో ఉన్నాయని కాగా ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం కింద ఉపాధి అవకాశాలు గల కోర్సులను సైతం ఎంపిక చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ తెలిపారు. అభ్యర్థులు దరఖాస్తునకు పదవ తరగతి మార్కుల మెమో (అటెస్టెడ్), ఇంటర్మీడియెట్ మార్కుల మెమో (అటెస్టెడ్), అదేవిధంగా జనవరి 1, 2025 తర్వాత తహసీల్దార్ చే పొందిన ఆదాయ, కుల ధ్రువీకరణపత్రం లు, ఐదు పాస్ పోర్ట్ ఫోటోలు జతపరిచి జూన్ 23, 2025 సాయంత్రం 4 గంటల లోగా కళాశాలలో అందజేయాలన్నారు.అడ్మిషన్లు పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను అనుసరించి ఇవ్వబడుతాయన్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలు నాణ్యమైన విద్యనందిస్తున్నాయని అడ్మిషన్ పొందిన విద్యార్థికి ఉచిత పౌష్టికాహారం, వసతి, పుస్తకాలు, స్టేషనరీ, దుస్తులు సొసైటీ సమకూరుస్తుందని, డిగ్రీ అనంతరం ప్లేస్మెంట్ అవకాశాలు కూడా కల్పిస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

## ఐఐటి సీటు సాధించిన గురుకుల విద్యార్థిని శ్రావణి కుమారి

- ప్రిన్సిపాల్ తుమ్మల విజయదుర్గ




**ఖమ్మం, జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం దానవాయిగూడెం సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలకు చెందిన టి శ్రావణి కుమారి ఐఐటీలో సీటు సాధించిందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ తుమ్మల విజయదుర్గ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆల్ ఇండియా స్థాయిలో జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో దానవాయిగూడెం ఎస్సి గురుకుల కళాశాలకు చెందిన టి శ్రావణి కుమారి 3310 ర్యాంకుతో ఐఐటీలో సీటు సాధించిందని, అదేవిధంగా అదే కళాశాలకు చెందిన ఎం. ఉషారాణి, పి క్రోశ్మ, జి.భవాని లు ఐఐటీ ప్రిపరేటరీ కోర్సులకు అర్హత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తుమ్మల విజయదుర్గ మాట్లాడుతూ... అట్టడుగు వర్గాలకు చెందిన ఈ నిరుపేద బిడ్డలు దేశంలోని ప్రతిష్టాత్మక యూనివర్సిటీలలో సీట్లు సాధించడం గొప్ప విషయమన్నారు. పటిష్టమైన ప్రణాళిక, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందంతో పోటీ పరీక్షలకు సరైన శిక్షణ ఇవ్వడం ద్వారా ఐఐటీ సీట్లు సాధించామన్నారు. ఉత్తమ ర్యాంకులతో ఐఐటి సీట్లు సాధించిన విద్యార్థినులను వైస్ ప్రిన్సిపాల్ కె. రంగారావు, డి.పి ప్రవీణ, షలోమి, శీలం ప్రసాద్, మందుల వెంకన్న, కళాశాల సిబ్బంది అభినందించారు.

## తొర్రూరు - బోరబండ బస్సు పున: ప్రారంభించండి

**రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి వినతి పత్రం అందజేత.**

**తొర్రూరు ప్రతినిధి, జూన్ 5(పీసీడబ్ల్యు న్యూస్):** తొర్రూరు టీ జి ఎస్ ఆర్ టి సి బస్ డిపోకు ఎంతో మంచిపేరు ఉన్నది.మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని టీజీఎస్ ఆర్టీసీ బస్ డిపోలో మొట్టమొదటిగా హైదరాబాద్ కు బయలుదేరిన బస్సు తొర్రూర్ టు బోరబండ ఇది ఇప్పటి బస్సు కాదు 15 సంవత్సరాల క్రితమే ప్రారంభించబడింది. ఎంతోమంది ప్రయాణికులు ఈ బస్సు పై ఆధారపడి హైదరాబాదుకు ప్రయాణించేవారు నాటి నుండి నేటి వరకు మూడు మండలాల ద్వారా తొర్రూరు,కొడకండ్ల, పెద్ద వంగర, దేవరుప్పుల మండలాల ప్రజలు ఈ బస్సును ఎంతో ఉపయోగించుకునేవారు కానీ ఇప్పుడు ఉచిత మహిళా బస్సు ప్రవేశపెట్టిన దగ్గర నుండి ఈ బస్సుకు మహిళలే ఎక్కువగా వెళ్తున్నారని బస్సు పై ఆదాయం లేకపోవడంతో బస్సులు రద్దు చేశారని ఈ బస్సును పునః ప్రారంభించాలని మరియు మోతి నగర్, కబీర్ నగర్ బస్ స్టాప్ లో బస్సు షెల్టర్ నిర్మించాలని మూసాపేట్ డివిజన్ అధ్యక్షులు బొమ్మగాని సతీష్ గౌడ్, మూసాపేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, అగ్రికల్చర్ మార్కెట్ డైరెక్టర్ సుధాకర్ రెడ్డి పేర్కొంటున్నారు. ఈ బస్సును తిరిగి ప్రారంభించేందుకు రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులకు ఆదేశం జారీ చేశారని తెలిపారు. ఇప్పటికైనా తొర్రూర్ టీజీఎస్ ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ పద్మావతి బోరబండ ప్రయాణికుల విషయంలో పెద్ద మనసు చేసుకొని బస్సును ప్రారంభించాలని వేడుకుంటున్నారు.



# అదాని సిమెంట్ కర్మాగారంలో మొక్కలు నాటిన అధికారులు కార్మికులు

• ఓరియంట్ సిమెంట్ కర్మాగారం సున్నపుకు రాయి గనుల ప్రాంతంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు







**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 5(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్( అదాని సిమెంట్ ) సున్నపురాయి గనుల ప్రాంతంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్ (ఆదాని సిమెంట్) వారు కార్మికులతో కలిసి గురువారం మొక్కలు నాటారు, ఓరియన్ సిమెంట్ కాలనీలో కూడా వృక్షాలను నాటి పర్యావరణాన్ని కాపాడే దిశగా యాజమాన్యం తీసుకున్న నిర్ణయానికి అందరూ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరంకర్మాగారంలో విధులు నిర్వహించే వారికి కాటన్ చేతి సంచులు అధికారులు పంచిపెట్టారు. ఈ సందర్భంగా యూనిట్ హెడ్ శ్రీ బాల గిరిధర్ ప్రసంగిస్తూ, ఈ సంవత్సరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం, ప్లాస్టిక్ నిర్మూలన అనే అంశం తో జరుపుకుంటున్నాము అని, ప్లాస్టిక్ వ్యర్థాలు అనేది ఒక పెను భూతంగా మారింది అని, దానిని సరి అయిన విదంగా నిర్వహించకపోతే, భవిష్యత్ తరాలకు ఇంకా ప్రమాదం పొంచి ఉంది అని పేర్కొన్నారు. అందరూ తమ వంతుగా తక్కువగా ప్లాస్టిక్ ని తక్కువగా ఉపయోగించాలని, మార్కెట్ కి వెళ్ళినపుడు తప్పనిసరిగా చేతి సంచిని తీసుకెళ్లాలని సూచించారు. గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరం పర్యావరణ పై అధికారులకు కర్మాగారంలో విధులు నిర్వహించే కార్మికులందరూ ప్లాస్టిక్ నిషేధిస్తూ శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. ఈ మార్పును ఇలాగనే కొనసాగించాలని కోరారు.స్థానిక టీజీఎండీసీ కి చెందిన దేవపూర్ సున్నపురాయి గనులలో కూడా చాలా పెద్ద మొత్తం లో మొక్కలు నాటారు. గత రెండు మూడు సంవత్సరాలుగా నాటుతున్న మొక్కలు భారీ వృక్షాలుగా మారి పక్షులకు, మూగజీవాలకు వాటి ఫలాలను అందిస్తూ ఉన్నాయని ఇదే కాకుండా మహా వృక్షాల కింద మూగజీవులు సేద తీర్చుకోవటం ఆనందంగా ఉందన్నారు. బాల గిరిధర్ తో పాటు ఎన్ పి సహరే, మిగతా అధికారులు పర్మినెంట్,కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల, అలివేలు మంగ సమేత శ్రీ వీర వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

• అతిథులుగా పాల్గొన్న సీరోలు తహసిల్దార్ పున్నం చందర్





**మహబూబాబాద్ ,జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** మహబూబాబాద్ జిల్లా సీరోలు మండల కేంద్రంలోని రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడకు దత్తతగా ఉన్న శివాలయం వెంకటేశ్వర ఆలయంలో శివపార్వతుల, అలివేలు మంగ సమేత వీర వెంకటేశ్వర స్వామి పద్మావతి అమ్మవారి 27వ వార్షిక కళ్యాణ మహోత్సవం దత్తత ఆలయాల ఇంచార్జ్ నరేందర్ పర్యవేక్షణలో వేములవాడ దేవస్థానం వేద పండితుల మంత్రోచ్ఛారణలతో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి అతిథులుగా సీరోల్ మండల తహసిల్దార్ పున్న చందర్ హాజరయ్యి కల్యాణ మహోత్సవ కార్యక్రమాలను పర్యవేక్షించదంజరిగింది.కళ్యాణ మహోత్సవాల అనంతరం ఆలయంలోని రెండు హుండీలను లెక్కింపు చేపట్టగా 56,790 రూపాయల ఆదాయం వచ్చిందని ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సమత తెలిపారు.ఈ కార్యక్రమంలో సిరోలు ఆలయాల అభివృద్ధి కమిటీ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, కురవి వీరభద్ర స్వామి ఆలయ చైర్మన్ రవీందర్ రెడ్డి, ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ సమత ఆలయ అర్చకుడు సంతోష్, వేములవాడ ఆలయ వేద పండితులు శ్రీనివాస శర్మ శివప్రసాద్ శర్మ మురళీ శర్మ జగన్మోహన్ శర్మ గ్రామ మాజీ సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగర వేయాలి

• పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనం



**హనుమకొండ, జూన్ 5 (పిసీడబ్ల్యూ న్యూస్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలన్నా, ప్రజలకు సేవ చేసే అవకాశం రావాలన్న పార్టీ బలంగా ఉండాలని, పార్టీ బలంగా ఉంటేనే మనం బలంగా... ప్రభుత్వం బలంగా ఉంటుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు అన్నారు.చిల్పూర్ మండల కేంద్రంలోని వరలక్ష్మీ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన చిల్పూర్ మండల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం చిల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం స్టేషన్ ఘనపూర్ పట్టణ కంద్రంలోని ఎస్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన స్టేషన్ ఘనపూర్ మండల మరియు పట్టణ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశాలలో పిసిసి పరిశీలకులు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ గారితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒక రాజకీయ నాయకునిగా నిజమైన సంతృప్తి ఎప్పుడు కలుగుతుంది అంటే నియోజకవర్గ ప్రజల మొఖంలో ఆనందం చూసినప్పుడేనని, అంతకంటే గొప్పది, విలువైనది ఏదీ లేదని వెల్లడించారు. ఈ రోజు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తుండగా లబ్ధిదారుల మొఖంలో ఆ ఆనందం కనిపిస్తుందని అన్నారు. ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నిజమైన అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని తెలిపారు. నియోజకవర్గంలో 90శాతం అర్హులైన పేదలే ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులుగా ఎంపిక అయ్యారని అన్నారు. వచ్చే 3ఏళ్లలో అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ మంజూరు అవుతుందని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని అందుకు పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే నిదర్శనమని అన్నారు. ఆ బలాన్ని స్థానిక సంస్థల ఎన్నికలలో నిరూపించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడే విధంగా మన పనితీరు ఉండాలని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికీ పాత కాంగ్రెస్ కమిటీలే కొనసాగుతున్నాయని ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలోనే లబ్ధిదారుల ఎంపిక జరిగిందని గుర్తుచేశారు. రానున్న పథకాలు, పదవులలో కూడా కమిటీలకు పూర్తి స్వేచ్ఛ ఉంటుందని తెలిపారు. మన లక్ష్యం ఒక్కటేనని పార్టీ బలోపేతం కావాలి, ప్రతీ గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరాలని అన్నారు. పార్టీ పటిష్టానికి సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎన్నుకోవాలని, ఇప్పుడు ఆ అవకాశాన్ని ఏఐసిసి మనకు అందించిందని తెలిపారు. పూర్తి స్థాయి కమిటీలు ఏర్పాటు అయిన తర్వాత మండల కేంద్రాలలో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసి పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రజలకు సేవ చేసేవారిని రాజకీయంగా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. ఎన్నిక చేసిన వ్యక్తి పార్టీకి బలం కావాలె కానీ బరువు కాకూడదని అన్నారు. ప్రజలతో మమేకం అయి ప్రజల మన్ననలు పొందితే అవకాశాలు అవే మన ఇంటి తలుపు తడుతాయాని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో గిరిజన హక్కుల సంఘం 23 డిమాండ్లతో ఏర్పాటు

**సామాజిక న్యాయం-రాజ్యాధికారం లక్ష్యంగా**




**హైదరాబాద్ జూన్ 5 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** తెలంగాణ ప్రాంతంలో భూమి, భుక్తి, విముక్తి, వెట్టిచాకిరి వ్యతిరేకంగా, ఆత్మగౌరవం కోసం, నైజాంతో పోరాడిన చరిత్ర గిరిజనులకు ఉన్నది. దొరల దౌర్జన్యానికి వ్యతిరేకంగా, ప్రాణ త్యాగం చేసిన థాను నాయక్, రాంజీ గోండు, కొమరం భీమ్ వారసత్వాన్ని కొనసాగిస్తూ.. వివక్షత, వెనుకబాటు తనానికి, అసమానతలకు వ్యతిరేకంగా, ఆంధ్ర ప్రాంత పెత్తందారుల దోపిడీకి, ఆధిపత్యానికి వ్యతిరేకంగా, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, గిరిజనులు కూడా సబ్బండ వర్గాలతో కలిసి ఉద్యమంలో భాగస్వాముల్కె, ఎన్నో త్యాగాలు చేసిన చరిత్ర ఉంది. ఉద్యమాల ద్వారానే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైతుందని, లాబింగ్ల ద్వారా ఎన్నికల్లో గెలిచే ఎమ్మెల్యే ఎంపీ సీట్ల సంఖ్య ద్వారా తెలంగాణ రాష్ట్రం రాదని, ఉద్యమాల ద్వారానే తెలంగాణ రాష్ట్ర సిద్ధిస్తుందని, ఎన్నో పోరాటాలలో భాగస్వాముల్కె, ఎన్నో త్యాగాలు చేసిన గిరిజనులు, 2014లో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో మాకు సంబంధించిన సమస్యలు పరిష్కారం అవుతాయని ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. 500 జనాభా గల తండాలను, గూడే లను, గ్రామపంచాయతీగా గుర్తించిన వాటికి సరైన అభివృద్ధి నిధులు కేటాయించకపోవడం వల్ల అభివృద్ధి ఆశించిన స్థాయిలో జరగలేదు. మేమెంతో మాకు అంత వాటా కావాలని, 10 శాతం రిజర్వేషన్ కూడా ఆశించిన స్థాయిలో అమలు కాలేదు. భూమిలేని నిరుపేద గిరిజనులకు 3 ఎకరాల భూమి పంపిణీ జరగలేదు. ప్రైవేటీకరణలో రిజర్వేషన్ అమలు కాలేదు. ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ను పూర్తిస్థాయిలో అమలు చేయలేదు. 1/70 చట్టం, పిసా చట్టాలను సరిగ్గా అమలు కాలేదు. భౌగోళిక తెలంగాణ ఏర్పడ్డ, ప్రజాస్వామిక తెలంగాణ కోసం, అమరవీరుల ఆశయ సాధన కోసం, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం, వెనుకబాటు నిర్మూలన కోసం, గిరిజన స్త్రీల రక్షణ కోసం, వివక్షతకు వ్యతిరేకంగా, ప్రజాస్వామిక తెలంగాణ ఆకాంక్షల కోసం, సబ్బండ వర్గాలతో గిరిజనులు కలిసి ఉద్యమించవలసిన అవసరం ఉంది. ఈ క్రింద తెలుపబడిన డిమాండ్ల సాధన కోసం, నిర్వాసిత సమస్య వ్యతిరేకంగా, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజనులను చైతన్యం చేసి, సంఘటితపరిచి ఐక్య ఉద్యమాలు నిర్మించి, డిమాండ్లు సాధించుకోవాల్సిన అవశ్యకత ఉంది. అందులో భాగంగానే ప్రజాస్వామిక శక్తుల కలుపుకొని, తెలంగాణ రాష్ట్రంలో గిరిజన హక్కుల సంఘాన్ని ఏర్పాటు చేసుకొని, ముందుకు పోవలసిన అవసరం ఎంతో ఉందని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజనులకు విజ్ఞప్తి చేస్తున్నాం. గత ప్రభుత్వాలు గిరిజన హక్కుల పట్ల వివక్షతను చూపడం వల్ల, గిరిజనుల ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదు. ప్రస్తుతం ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా, గిరిజనుల అభివృద్ధి కోసం ఎన్నో హామీలు, వాగ్దానాలు చేసింది. వాటి అమలు కోసం రాజీలేని పోరాటాలతో సాధించుకోవాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగానే తెలంగాణ రాష్ట్రంలో ఈ నూతన గిరిజన హక్కుల సంఘని ఏర్పాటు చేస్తున్నాము. మా పోరాటంలో భాగస్వాముల్కె, సమస్యలు సాధించుకోవడానికి సంఘటితం కావాలని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజనులను విజ్ఞప్తి చేస్తున్నాం. అందులో భాగంగా ఈనెల 5వ తేదీన సంఘ నిర్మాణానికి సంబంధించిన డిక్లరేషన్ ను హైదరాబాద్ కేంద్రంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో విడుదల చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని విజ్ఞప్తి చేస్తూ, మా సంఘానికి చేదోడు వాదోడుగా ఉండి మమ్ములను ప్రోత్సహించవలసిందిగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గిరిజనులను కోరుతున్నాం. డిమాండ్స్:1.భూమి లేని గిరిజనులకు 3 ఎకరాల భూమి ప్రభుత్వమే కేటాయించాలి.2. 5వ 6వ షెడ్యూల్‌ను సంపూర్ణంగా అమలు చేయాలి. 3.మైదాన ప్రాంత గిరిజనుల అభివృద్ధికై ప్రత్యేక ఐటిడిఎ లను ఏర్పాటు చేసి ప్రత్యేక నిధులను కేటాయి ంచాలి. 4. గ్రామపంచాయతీలుగా గుర్తిం చిన గిరిజన తండాలను రెవెన్యూ గ్రామపం చాయతీలుగా గుర్తించి అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి. 5.ఏజెన్సీలో 1/70, పీసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి. 6.కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన జీవో నెంబర్ .3ను పునరుద్ధించాలి. 7. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో పాల్గొన్న గిరిజన ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి. 8. ం·ా న ు నాయక్ స్తూపాన్ని రాష్ట్ర రాజధాని కేంద్రంగా ఏర్పాటు చేసి థాను నాయక్ జీవిత చరిత్రను పాఠ్యాంశంలో బోధించాలి. 9.గిరిజన సంస్కృతిలో భాగమైన తీజ్ పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించాలి. 10.గిరిజన మహిళలపై జరుగుతున్న అత్యాచారాలను అరికట్టాలి. 11.ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టాన్ని రక్షించుకుందాం. 12 ఎస్సీ ఎస్టీ బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. 13.చదువుకున్న గిరిజన నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. 14. గిరిజన నిరుద్యోగులకు 5000 రూపాయల నిరుద్యోగ భృతిని ప్రభుత్వమే కేటాయించాలి. 15. తెలంగాణ విద్యార్థి అమరుల స్థూపాన్ని ప్రతి జిల్లాలో ఏర్పాటు చేయాలి.16. గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి.17. ఉద్యమకారుల కుటుంబాలకు విద్య ఉద్యోగాలలో రాజకీయాలలో రెండు శాతం రిజర్వేషన్లు కల్పించాలి. 18.తెలంగాణ ఉద్యమకారుల కు 250 గజాల ఇంటి స్థలంతో పాటు నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలి 19. తెలంగాణ ఉద్యమకారులకు నెలకు 30000 గౌరవ వేతనాన్ని ప్రతినెల ఇవ్వాలి.20. ఉద్యమకారులకు ఆరోగ్య భీమా 20 లక్షల వరకు ఏర్పాటు చేసి అందించాలి. 21.తొలి మలిదశ ఉద్యమంలో అమరుల్కెన ఉద్యమకారుల కొరకు సంక్షేమ బోర్డును ఏర్పరిచి తెలంగాణ సంక్షేమ బోర్డు నిధులు అమరుల కుటుంబాలకు సంక్షేమ నిధిని అందించాలి. 22.ప్రైవేట్ రంగాల్లో గిరిజనులకు రిజర్వేషన్ కల్పించాలి.– గిరిజన హక్కుల సంఘం ఈరోజు హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గిరిజన హక్కుల సంఘం నూతనంగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సంఘానికి నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర కమిటీకి ముఖ్య సలహాదారులుగా గుగులోత్ కిషన్ నాయక్ గారిని ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర కన్వీనర్ గా బానోతు రామారావు గారిని ఎన్నుకోవడం జరిగింది.రాష్ట్ర కో కన్వీనర్లుగా ఇస్లావత్ తిరుపతి , మాలోత్ బాలు నాయక్,భూక్య శ్రీనివాస్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా బానోత్ సంతోష్, మూడ్ శంకర్, కొర్ర రాజు నాయక్, బానోతు లక్పతి నాయక్, బానోత్ రాజారాం, ఇస్లావత్ రాజేందర్, బానోత్ నరేష్ తదితరులను రాష్ట్ర కమిటీగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఉద్యమాభివందనాలతో గిరిజన హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ



# వెలుగు బాటలో 170 మందికి జయన్న ఫౌండేషన్ అండ

● హైదరాబాద్‌లో ఉచిత కంటి ఆపరేషన్లు

**హుజురాబాద్ జూన్ 5(పిసిడబ్ల్యూ న్యూస్):** జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్ల రెండో విడత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. హుజురాబాద్ మండలంలోని సింగాపూర్, తుమ్మనపల్లి, కాట్రపల్లి, కందుల గ్రామాలలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 800 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ పరీక్షల్లో 175 మందికి కంటి చికిత్స అవసరమని గుర్తించారు. వీరిలో కంటి శుక్లాలు, చిన్నచిన్న కురుపులు, గడ్డలు ఉన్న 170 మందిని ఎంపిక చేసి, వారిని శంకర కంటి ఆసుపత్రి, హైదరాబాద్‌కు తరలించారు. జయన్న ఫౌండేషన్ వ్యవసాయక అధ్యక్షుడు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లు జరిగాయి. ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి రోగులను హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు.ఈ కార్యక్రమాన్ని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు గుడిపాటి సరిత వాహనం ముందు కొబ్బరికాయ కొట్టి ప్రారం భించారు. గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి మాట్లాడుతూ, జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఆపరేష న్లు ఉచితంగా నిర్వహించడమే కాకుండా, రోగులకు భోజన సదుపాయం కూడా కల్పిస్తామని తెలియజేశారు.త్వరలోనే హుజరాబాద్‌లోని గ్రామ గ్రామాన ఉచిత కంటి శిబిరాలు నిర్వహిం చి ప్రజలకు కంటిచూపు ప్రసాదించే కార్యక్రమాన్ని చేపడతామని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు తెలిపారు. గ్రామ ప్రజలందరూ ఇలాంటి ఉచిత కంటి శిబిరాలను సద్వినియోగం చేసుకొని తమ చీకటి బతుకుల్లో వెలుగు నింపుకోవాలని జయపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.కాగా, మొద టి వైద్య శిబిరంలో భాగంగా 3,000 మందికి పరీక్షలు నిర్వహించి, 500 మందికి పైగా ఆపరేషన్లు చేశామని, మిగతా వారికి కంటికి సంబంధించిన చుక్కల మందు పంపిణీ చేశామని జయపాల్ రెడ్డి వెల్లడించారు. జయన్న ఫౌండేషన్ చేపట్టిన ఈ సేవా కార్యక్రమానికి గ్రామ ప్రజలు భారీగా మద్దతు పలకడంతో పాటు, కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలు కొనసాగించాలని కోరారు.

# వరంగల్-కరీంనగర్ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం: ఒకరు మృతి, మరొకరికి గాయాలు



**హుజురాబాద్ జూన్ 5(పిసిడబ్ల్యూ న్యూస్):** హుజూరాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామ శివారులోని కాకతీయ కాలువ బ్రిడ్జ్ వద్ద వరంగల్–కరీంనగర్ జాతీయ రహదారిపై గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒక లారీ డ్రైవర్ మృతి చెందగా, మరొకరికి గాయాలయ్యాయి.తెల్లవారుజామున రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో లారీ డ్రైవర్ కృష్ణ కిషోర్ (44) క్యాబిన్‌లో ఇరుక్కుపోయి గంటకు పైగా నరకయాతన అనుభవించాడు. గ్రామస్తులు గంటన్నర పాటు తీవ్రంగా శ్రమించి అతడిని బయటకు తీశారు.అనంతరం 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే కృష్ణ కిషోర్ మృతి చెందాడు. అతడి మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. గాయపడ్డ లారీ క్లీనర్ మస్తాన్‌కు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన డ్రైవర్ కృష్ణ కిషోర్ ప్రకాశం జిల్లా, టంగుటూరు మండలం, జయ్యారం వాసిగా తెలుస్తోంది.పోలీసులు సకాలంలో స్పందించకపోవడం వల్లే లారీ డ్రైవర్ చనిపోయాడని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ లారీ ప్రమాదంతో కరీంనగర్–వరంగల్ హైవేపై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

# ప్రపంచ అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం

**యాదాద్రి జూన్ 5(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రపంచ అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మన భారత ప్రధాన మంత్రి మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరూ తమ మాతృమూర్తి పేరుట ఒక మొక్క నాటి దాన్ని పరిరక్షిస్తూ పర్యావరణాన్ని కాపాడుకుందాం. గురువారం రోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవం శుభాకాంక్షలు తెలుపుతూ ఈ ప్రోగ్రాంకి మన ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రావడం జరిగింది. మన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సీఎన్ రెడ్డి, యాదాద్రి భువనగిరి బిజెపి జిల్లా అధ్యక్షుడు ఉట్కూరు అశోక్ గౌడ్, పడమటి జగన్మోహన్ రెడ్డి జిల్లా నాయకులు, రాష్ట్ర నాయకులు కార్యకర్తలతో పాల్గొని మన ప్రధాని మోది పిలుపు మేరకు గురువారం రోజు నుండి ఆగస్టు 15 వరకు ప్రతి ఒక్కరు తమ మాతృమూర్తి పేరిట ఒక మొక్క నాటి దాన్ని పరిరక్షించుకునీ పర్యావరణాన్ని కాపాడుకుందాం అని చెప్పడం జరిగింది.







# పర్యావరణ పరిరక్షణకు పారిశుద్ధ్య కార్యక్రమం, మొక్కల పెంపకం

**హుజురాబాద్ జూన్ 5(పిసిడబ్ల్యూ న్యూస్):**హుజూరాబాద్ పట్టణాన్ని నివాస యోగ్యమైన, స్థిరమైన మరియు పర్యావరణ అనుకూల నగరంగా అభివృద్ధి చేయాలనే 100 రోజుల ప్రణాళికలో భాగంగా గురు వారం పట్టణంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. అలాగే, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. 22వ వార్డులోని కాకతీయ కాలనీలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా, కాలనీలోని రోడ్లకు ఇరువైపులా పెరిగిన గడ్డి, చెత్తాచెదారాన్ని తొలగించారు. వర్షాల వల్ల వరద నీరు మురికి కాలువల నుండి రోడ్ల పైకి రాకుండా మురికి కాలువల్లో పేరుకుపోయిన సిల్టు, మట్టిని తొలగించారు. అంతేకాకుండా, రోడ్లపై వాహనాలకు అడ్డుగా ఉన్న మొరం, ఇసుక కుప్పలను జేసీబీలతో తొలగించారు. అదేవిధంగా, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇప్పల్ నర్సింగాపూర్‌లో పురపాలక సంఘ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిషనర్ గారు మరియు మహిళా సమాఖ్యల సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణే మానవ మనుగడకు రక్షణ అనే స్ఫూర్తిని ముందు తరాలకు అందించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమాలలో పురపాలక సంఘ మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, జి. సాంబరాజు, అసిస్టెంట్ ఇంజనీర్ ఎన్. సుధాకర్, జూనియర్ సహాయకులు రషీద్, శ్రీకాంత్, టి పి ఎస్ అశ్వినీ గాంధీ, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పి. వినయ్, వార్డు అధికారులు, సానిటరీ జవాన్లు రొంటాల సుధీర్, ప్రతాప రాజు, ఆరెల్లి రమేష్, టి. కుమారస్వామి, పి. అనిల్ కుమార్, మెప్మా అర్ పి లు, మహిళా సమాఖ్యల సభ్యులు, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో అభివృద్ధి పనులకు ప్రణవ్ పర్యవేక్షణ

● బుడిగజంగాల కాలనీ సందర్శన, రోడ్డు ప్రమాద స్థలం పరిశీలన





**హుజురాబాద్ జూన్ 5(పిసిడబ్ల్యూ న్యూస్):**హుజూరాబాద్ పట్టణ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, ఇందుకోసం సమగ్ర ప్రణాళిక, కార్యాచరణ రూపొందిస్తున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. గురువారం ఆయన పట్టణంలోని బుడిగజంగాల కాలనీని సందర్శించి, స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కాలనీవాసులు గతంలో ఇచ్చిన వినతులను ప్రణవ్ చొరవతో ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నందుకు స్థానికులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రణవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏళ్ళుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాల్లో పనులు వేగవంతం చేశామని, రానున్న వర్షాకాలం దృష్ట్యా అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిష నర్ సమ్మయ్యతో పాటు కాంగ్రెస్ పట్టణ, మండల నాయకులు, హనుమాన్ దేవస్థాన చైర్మన్, డైరెక్టర్లు, మహిళా నాయకురాళ్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ సెల్, సేవాదళ్ నాయకులు పాల్గొన్నారు.**తుమ్మనపల్లి బ్రిడ్జి వద్ద ప్రమాద స్థలం పరిశీలన..** ఇదే రోజు ప్రణవ్, వరంగల్–కరీంనగర్ రహదారిలోని తుమ్మనపల్లి బ్రిడ్జి వద్ద జరిగిన ప్రమాద పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను స్థానిక సీఐ కరుణాకర్‌ను అడిగి తెలుసుకున్నారు. రాజీవ్ రహదారిపై తరుచుగా ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన కోరారు







# వన మహోత్సవంలో మొక్కలు నాటిన చెన్నూర్ ఎమ్మెల్యే

**చెన్నూరు 5(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లా చెన్నూర్ మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన వన మహోత్సవంలో పాల్గొన్న చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.వన మహోత్సవంలో భాగంగా చెన్నూర్ మున్సిపాలిటీ ఆవరణలో మొక్కలు నాటిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.అనంతరం చెన్నూర్ మున్సిపల్ కార్యాలయ సిబ్బందికి శానిటరీ కిట్ లను పంపిణీ చేసిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ



**కోటిపల్లి జూన్ 5(పిసిడబ్ల్యూ న్యూస్):** మంచిర్యాల జిల్లాచెన్నూర్ నియోజకవర్గంలోని కోటపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.మండలంలోని కొల్లూరు, రాంపూర్, దేవులవాడ, రాజారం, అన్నారం, లక్ష్మీపూర్, వెల్మపల్లి,బబ్బర్ చిల్క గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేయడానికి వచ్చిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామికి ఘనంగా స్వాగతం పలికాన గ్రామస్తులు.బాణా సంచా కాల్చి డప్పు సప్పుల్లతో స్వాగతం పలికిన రాజారం గ్రామస్తులు.గ్రామంలో అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేసిన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి.

# డాక్టర్ గంగాసాగర్‌ను సన్మానించిన మార్కెట్ కమిటీ చైర్మన్



**కోరుట్ల జూన్ 5(పిసిడబ్ల్యూ న్యూస్):** మెట్ పల్లి పట్టణం కి చెందిన ప్ర. ముఖ పిల్లల వైద్య నిపుణులు ఇం డియన్ మెడికల్ అసోసియేషన్ రాజ్యాంగ సవరణలు రాష్ట్ర స్థానిక శాఖల ధ్రువీకరణ జాతీయ కమిటీ మెంబర్ గా ఎన్నికైన డాక్టర్ గంగసాగర్ ను గురువారం మెట్ పల్లి వ్య వసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ శాలువాతో సత్క రించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్బు దిన్ పాషా,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మా రుతి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సెక్రెటరీ అమ్ముల పవన్ తదిత రులు ఉన్నారు.

# ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ప్రారంభం

**కోరుట్ల జూన్ 5(పిసిడబ్ల్యూ న్యూస్):**ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్ర ధానమంత్రి ఆవాస్ యోజన పథ కాన్ని ప్రారంభించారు.ఈ పథకం ద్వారా సామాన్యునికి సొంత ఇల్లు ఉండాలని అటువంటి ప్రధానమం త్రి ఆశయం వారి ఆశయాన్ని మెట్ పల్లి మాజీ శాసనసభ్యులు తుమ్మ ల వెంకటరమణారెడ్డి సోదరుడు సంజన బిల్డర్ అధినేత తుమ్మల శ్రీనివాస్ రెడ్డి ఈ యొక్క పథకాన్ని 100 శాతం సామాన్యులకు అంది విధంగా అపార్ట్మెంట్లు నిర్మాణం చే సి అందరికీ ఇల్లు ఉండాలని అటు వంటి ప్రధాన మంత్రి కలను నెరవే ర్చినందు కు ఢిల్లీలో పిఎంవై సం స్థ సిఎండి దీక్షిత దాస్ చేతుల మీ దుగా అవార్డు ను తుమ్మల శ్రీనివా స్ రెడ్డి అందుకోవడం జరిగింది.పలువురు అభినందించారు

